ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 548

Telephone: 4343

ఉ'యం 122278

ఉత్తమ జాతి కొబ్బరి మొక్కలు

కొబ్బరి తోటలు వేసి పెంచువారికి అపూర్వావకాశము. ఉభయ గోదావరి జిల్లాలలోను సంవత్సరం 18 300 నుండి 400 వరకు కాయలు నిచ్చు ఉత్తమమైన కొబ్బరిచెట్ల నుండి సేకరించబడిన కాయలతో శాస్త్రీయ పద్ధతిన పెంచిన 3½ సంవత్సర పెద్దనైజు మొక్కలు గలవు మార్చి నెలాఖరుతో కొబ్బరిమొక్కలు వేసి పెంచుకొనుటకు అనుకూలమగు సీజను పూర్తియగును. ఆలాభంగం కలుగకుండా వెంటనే కావలసిన మొక్కలు తీసుకొనండి. మొక్క 18 ధర రు. 5-00.

పేరిచర్ల భాస్కరరాజు,
మచ్చిపాలెం పోస్టు, (వయా)పాలకొల్లు వెస్టుగోదావరి.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ఓటుకు రశీదు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 19—కోయంబత్తూరు జిల్లా వెల్లకోయిల్ నియోజకవర్గంలో ఒక మహిళ నిన్న తన ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత తాను ఓటువేసినట్టు రశీదు యివ్వాలని ప్రిసైడింగ్ ఆఫీసర్‌ను అడిగింది

తాను రశీదు ఇవ్వడానికి వీలులేదని ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎంత చెప్పినా వినలేదు ఆఖరుకు ఆమెను పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లిన ఏజంటు రశీదుఇచ్చాడు

సంపుటి 7 :: సంచిక 229 | విజయవాడ, ఫిబ్రవరి 20, 1967 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

పంజాబ్, హర్యానా, బంగాల్‌లలో పోలింగ్ పరిసమాప్తి

మైసూర్, చండీఘర్, ఢిల్లీలలో కూడా ప్రశాంతంగా ఎన్నికల ముగింపు

విశిష్టమైన నియోజకవర్గం

లక్నో, ఫిబ్రవరి 19 — ఉత్తర ప్రదేశ్‌లో హిమాలయాల పాద భాగాన వున్న తెహ్రీ గర్వాల్ పార్లమెంటరీ నియోజకవర్గం విశిష్టమైనది. దానిలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంచేసిన కార్యక్రమం అ దీర్ఘమైనది. ఇంత క్లిష్టమైన పోలింగ్ కార్యక్రమంగల నియోజకవర్గం దేశంలో మరొకటి లేదు

దీనిలో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలు కలవు. అవి నాలు జిల్లాలకు విస్తరించి వున్నాయి, మొత్తం అయిదు రోజులు- ఫిబ్రవరి 15, 17, 18, 19 21 తేదీ లో పోలింగ్ జరుగుతున్నది.

కిందటి జనరల్ ఎన్నికలలో ఈ స్థానానికి ఎన్నికలు జరగలేదు అప్పుడు తెహ్రీ గర్వాల్ మహారాజా మానవేంద్రసింగ్ పోటీ లేకుండా ఎన్నికయారు. మహారాజా ఇప్పుడు తిరిగి పోటీ చేస్తున్నారు. ఈస్థానానికిమొత్తం అయిదుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

ప్రధాని పోటీచేస్తున్న రాయ్‌బెరెల్లీలో స్త్రీలు సమధికోత్సాహంతో పాల్గొన్న వైనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

పశ్చిమబెంగాల్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, చండీఘర్‌లలోను ఒకే రోజులో పోలింగ్ ముగిసింది. నేటితో మైసూరులో కూడా పోలింగ్ సమాప్తమైనది బీహార్‌లో మూడవదశ, ఉత్తర ప్రదేశ్‌లో నాల్గవదశ పోలింగ్ జరిగింది.

చిన్న సంఘర్షణలు తప్ప మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

కలకత్తా ప్రాంతంలో ఒకటి రెండు స్వల్ప సంఘటనలను మినహాయిస్తే పశ్చిమ బెంగాల్ అంతటా ప్రశాంతంగానే పోలింగ్ జరుగుతున్నట్టు వార్తలు అందినవి.

కలకత్తా నగరంలోనే మూడు లోకసభ నియోజకవర్గాలు, 23 అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నవి.

నగరంలోని పెక్కు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్దపెద్ద క్యూలలో నిలబడ్డారు. పరిసర ప్రాంతాలలో పురుషులకంటె స్త్రీలు హెచ్చుగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని వివిధ జిల్లాలలోను పోలింగ్ చురుకుగాను నిరాటంకంగాను కొనసాగుతున్నట్టు వార్తలు వచ్చాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సెన్ పోటీ చేస్తున్న అరంబాగ్ (హుగ్లీజిల్లా) నియోజక వర్గంలో పోలింగ్ చురుకుగా సాగుతున్నది.

అరంబాగ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధరితో నేతాజీ సుభాస్ చంద్రబోస్ మేనల్లుడు అమియనాథ్ బోస్ పోటీ చేస్తున్నారు.

పంజాబు, హరియానాలో పోలింగ్

చండీఘర్, ఫిబ్రవరి 19— పంజాబు, హరియానాలలోను, కేంద్రపాలితప్రాంతమైన చండీఘర్‌లోను చురుకుగా పోలింగ్ జరుగుతున్నట్టు వార్తలు వచ్చినవి.

చలి హెచ్చుగా వున్నందున ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనది. కాని తర్వాత బాగా పుంజుకొన్నది.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో మంచు కురిసిన కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనది.

ఉదయం కొత్త ఢిల్లీలోను, పాత ఢిల్లీలోను కూడా పెక్కు పోలింగ్ కేంద్రాలు నిర్మానుష్యంగా కనిపించాయి.

అయితే కొంచెం ప్రొద్దు ఎక్కిన తర్వాత చురుకుగా పోలింగ్ ప్రారంభమైనది.

కార్మిక ప్రాంతాలలో పెద్ద క్యూలు కనిపించాయి.

ఢిల్లీలోని ఏడు లోకసభ స్థానాలకు 46 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

సిర్మల్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ ముందుగా తన ఓటు వేశారు.

పోలింగ్ ప్రశాంతంగాను, అంతకంటె హెచ్చుగాను జరుగుతున్నదని. ఎట్టి అవాంఛనీయ సంఘటనలు లేవని ఉదయం 11.30 గంటలకు అధికారులు చెప్పారు.

ఉత్తరప్రదేశ్

లక్నో, ఫిబ్రవరి 19— ఉత్తరప్రదేశ్‌లోని 117 అసెంబ్లీ నియోజకవర్గాలకు, 60 పార్లమెంటరీ నియోజకవర్గాలలోను నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమైనది.

మొదట్లో పోలింగ్ మందకొడిగా సాగినా క్రమంగా పోలింగ్ కేంద్రాలముందు పెద్ద క్యూలు ఏర్పడ్డాయి.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎస్.ఎం. బెనర్జీ పోటీ చేస్తున్న కాన్పూర్‌లో ఉదయం పదిగంటల ప్రాంతానికి పోలింగ్ ముమ్మరంగా ప్రారంభమైనది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పోటీ నిస్తున్న ఫుల్పూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోను, అలహాబాద్‌లోను కూడా చురుకుగా పోలింగ్ సాగుతున్నది.

అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్టు వార్తలు అందినవి.

రాయ్‌బెరెల్లీలో పోలింగ్

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పోటీ చేస్తున్న రాయ్‌బెరెల్లీ నియోజక వర్గంలోపురుషుల కంటె స్త్రీలు అధికంగా ఓటింగ్‌లో పాల్గొంటున్నట్టు వార్తలు అందినవి.

రాయ్ బెరెల్లి పట్టణంలో మొదటి రెండు గంటలు పోలింగ్ మందకొడిగా సాగింది. కాని ప్రొద్దు ఎక్కే సరికి చాలా చురుకుగా ప్రారంభమైనది.

మైసూరులో

బెంగుళూరు, ఫిబ్రవరి 19 — మైసూరు రాష్ట్రంలో ఆఖరిరోజు పోలింగ్ నేడు

(మిగతా 3 వ పేజీలో)



కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘు మయ్య ఆదివారం ఉదయం గుంటూరు పౌరులను సందర్శించినప్పుడు ఆయనకు అఖండవిజయాన్ని చేకూర్చగలమని వాగ్దానంచేస్తూ హారతులిస్తున్న దృశ్యం

"మీకు అఖండ విజయం చేకూరుస్తాము"

కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు గుంటూరు పౌరుల వాగ్దానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, ఫిబ్రవరి 19—

ఇటీవల అస్వస్థులుగా వున్న కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య నేడు గుంటూరు పౌరులను స్వయంగా కలుసుకొనగా వారు ఆయనకు అఖండ స్వాగతమిచ్చి ఎన్నికలలో ఆయనకు ఘన విజయం లభింపజేయగలమని వాగ్దానం చేశారు

నేటి ఉదయం శ్రీ రఘురామయ్య గుంటూరు ఒకటవనియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శనక్కాయల అంకమ్మతో కలసి కొరిటపాడు, అరండల్ పేట, కొత్తపేట, పాత గుంటూరు, ఆనందపేట, చేబ్రోలు, అగ్రహారం మున్నగు ముఖ్య కేంద్రాలను సందర్శించారు.

ప్రతిచోట అయనను అపి పూలమాలాలంకృతునిచేసి ఎన్నికలలో ఆయనకు, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ అంకమ్మకు అఖండ విజయం లభింపచేయగలమని ప్రజలు హర్షధ్వానాల మధ్య వాగ్దానాలు చేశారు.

శ్రీ రఘురామయ్యతోపాటు శ్రీయుతులు మద్దిల సుదర్శనం, బొందలపాటి అంకమ్మ చౌదరి, తుమ్మపూడి శ్రీరాములు, వేమూరి గణనాథం, పచ్చివులుసు సుబ్రహ్మణ్యం, షేక్ గరీబ్ సాహెబ్, ఎం. ఎ. సలాం, సతాల్ వర్తుతులున్నారు.

శ్రీ కొత్త రఘురామయ్య 1952 సంవత్సరంలో తెనాలి పార్లమెంటు నుంచి ఎన్నికైనారు. 1954 - 55 సంవత్సరంలో గుంటూరుజిల్లాలో పొగాకు, మిర్చి, పేరు శనగ మున్నగు వ్యాపార పంటలకు మాంద్యంఏర్పడి ఎక్కుడికక్కుడ సరకు విశేషంగా నిలబడిపోయింది. దానితో పెట్టుబడిదారులకు, కూలీలకు ఇబ్బందితోపాటు అనేక క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆ సందర్భంలో పార్లమెంటు సభ్యుడిగా శ్రీ కొత్త రఘురామయ్య వ్యాపార పంటల విషయంలో తోడ్పాటు కల్పించుకొని సరకు విడుదలకు కృషిచేశారు. అన్ని సమస్యలను పరిష్కారం చేశారు.

అందుచే గుంటూరు జిల్లా ప్రముఖులు శ్రీ ఏకా ఆంజనేయులు ప్రభృతులు 1957లో జరిగిన జనరల్ ఎన్నికలలో శ్రీ రఘురామయ్యను గుంటూరు నుంచి లోకసభకు పోటీ చేయవలసిందిని ఆహ్వానించారు. వీరిపై నున్న ప్రజాభిమానాన్ని పురస్కరించుకొని ప్రతిపక్షాలు పోటీ పెట్టలేదు ఒక ఇండిపెండెంటు అభ్యర్థి మాత్రం పోటీచేశారు. 58 వేల ఓట్ల మెజారిటీతో శ్రీ రఘురామయ్య అఖండ విజయాన్ని పొందారు.

ఆ తరువాత కొత్త రఘురామయ్య కేంద్ర మంత్రిగా గుంటూరు జిల్లాకుచేసిన అపారమైన సేవవల్ల ప్రజాభిమానాన్ని అధికంగా చూరగొన్నారు. 62వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో తిరిగి పోటీ చేసినప్పుడు లోగడ విజయాన్ని ప్రజలకు వీరిపై వున్న అదరాభిమానాలను పురస్కరించుకొని పోటీ పెట్టడానికి ప్రతిపక్షాలు సాహసించలేదు. లక్షకుపైగా మెజారిటీ వచ్చింది.

ఈ సారి జరుగనున్న జనరల్ ఎన్నికలలోకూడా శ్రీ కొత్త రఘురామయ్యకు ఏప్రతిపక్షం పోటీ పెట్టలేదు. కాని కొందరు ఇండిపెండెంట్లు మాత్రంపోటీ చేస్తున్నారు.

అందులో ఏ ఒక్క ఇండిపెండెంటు అభ్యర్థిని ఏ ప్రతిపక్షం బలపరచడం లేదు, తమను కొందరు బలపరుస్తున్నట్టు కొందరు ఇండిపెండెంటు అభ్యర్థులు చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం యథార్థం లేదు. గత ఎన్నికలలో కన్నా ఈ సారి అధిక మెజారిటీతో గెలుపొందే అవకాశాలు బాగా కనుపిస్తున్నాయి.

పనిపాపలకుగిరాకి

వెల్లూరు, ఫిబ్రవరి 19— ఉత్తర అర్కాట్ జిల్లాలో పెద్ద క్యూలు గల పెక్కు పోలింగ్ కేంద్రాలవద్ద పనిపాపలకు గిరాకీ హెచ్చింది.

పోలింగ్ ఆఫీసరు చంటిబిడ్డలను ఎత్తుకున్న తల్లులకు, వృద్ధులకు ముందుగా ఓటువేసే అవకాశాలు కలిగించారు.

అందువల్ల ఇతరుల బిడ్డలను ఎత్తుకొనడం ద్వారా ముందుగా అ అవకాశం పొందడానికి అవివాహితులైన యువకులు కూడా ఎంతగానో యత్నించారు.

ఒరిస్సాలో విమానం ద్వారా కర పత్రాల పంపిణీ

భువనేశ్వర్, ఫిబ్రవరి 19—ఒరిస్సా కాంగ్రెసు పార్టీ నేటి ఉదయం పూరీ, కటక్, మయూర్‌భంజ్ జిల్లాలలో ఓటరుకు తుదిక్షణం విజ్ఞప్తి చేస్తూ విమానాల ద్వారా కర పత్రాల వర్షాన్ని కురిపించింది.

కాంగ్రెసు పార్టీ తన కరపత్రాలను, పంచిపెట్టడానికి కళింగ ఎయిర్ లైన్స్ వారి డకోటా విమానాన్ని ఉపయోగించింది.

తనపై రాళ్ళ వర్షం కురిపించడం వల్ల ముక్కుమీద గాయపడి, కట్టు కట్టించుకొన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఫోటోలను కూడా ఈ కరపత్రాలు ప్రదర్శిస్తున్నాయి.

శ్రీమతి ఇందిరాగాంధిపై రాళ్ళురువ్వడం ద్వారా మన ప్రజాస్వామ్యానికి ప్రతిపక్షాల గూండాలు తీరని అపచారం చేశారని ఆకరపత్రాలుఉద్ఘోషిస్తున్నాయి.

"దుష్కార్య పరాయణత్వం కాంగ్రెసును భయ విహ్వలం చేయకూడదు. అది ఒక శతాబ్దిగా నున్నో త్యాగాలనర్పి ప్రజలకు అనన్యమైన సేవలుచేసి సుస్థిరంగాఅలరారుతున్నది." అన్న శ్రీమతి ఇందిరప్రసంగ భాగాలను కూడా ఈ కరపత్రాలు పునరుద్ఘాటిస్తున్నాయి.

విమానాల ద్వారా కురిసిన కరపత్రాలు కూడా పంచిపెట్ట బడ్డాయి. అవి ఒరిస్సాలోని కాలహంది జిల్లా నిరుడు దుర్భిక్షానికి లోనైనప్పుడు ఒక సహాయ కేంద్రంలోపిల్లలకు శ్రీమతి గాంధి పాలు పంచిపెడుతున్నప్పటి ఫొటోలను చూపుతున్నాయి.

పుదుచ్చేరి మునిసిపాలిటీ బహుళా మార్చి ఒకటవ తేదీ నుంచి అన్ని దిగుమతి వస్తువులపై అడ్వాల్రమ్ పన్నును రద్దు చేయడానికి నిశ్చయించింది.

బొబ్బిలి అసెంబ్లీ స్థానంలో 87 శాతం ఓట్లు పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19— నిన్న జరిగిన పోలింగులో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి బొబ్బిలి రాజా పోటీచేసిన బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక శాతం (87 శాతం) ఓట్లుపోలింగు జరిగినట్టు చీఫ్‌ఎలెక్టొరల్ ఆఫీసునుంచి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా ఎల్లవరం నియోజకవర్గంలో ఇందుకు భిన్నంగా, 30 శాతం ఓటర్లు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. ఈ జనరల్ ఎన్నికలలో రాష్ట్రంలో స్వల్పంగా ఓట్లు పోలింగు జరిగిన నియోజకవర్గం ఇదే,

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోటీ చేసిన నరసరావుపేట నియోజకవర్గంలో 75 శాతం మంది ఓటర్లు ఓటింగులో పాల్గొన్నారు.

పోలింగ్ వివరాల సమీక్ష ప్రకారం, తీవ్రంగా పోటీజరిగిన నియోజకవర్గాలలో అధికశాతం ఓటర్లు పోలింగులో పాల్గొన్నట్టు తెలుస్తున్నది.

ఇతర నియోజకవర్గాలలో పోలింగులో పాల్గొన్న ఓటర్లశాతం 45 నుంచి 80 శాతం వరకు వున్నది.

దేశ విచ్ఛిత్తికి దారి తీయగల విధంగా పెచ్చు పెరిగిన భాషావిభేదాలకు విద్యార్థులు అతీతులు కావాలని బొంబాయి యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ గజేంద్ర గడ్కర్ ఉద్బోధించారు.

హైదరాబాద్‌లో హోటల్ యజమానులతో విద్యార్థుల సంభాషణలు వైఫల్యం

—పికెటింగ్‌కు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 19—

హోటల్స్‌లో రేట్లు తగ్గింపు విషయమై విద్యార్థులకు, హోటల్ యజమానులకు మధ్య నేటి సాయంత్రం జరిగిన చర్చలు విఫలం కావడంతో పెద్దయెత్తున పికెటింగ్ జరపడానికి విద్యార్థులు నిర్ణయించుకొన్నారు

అయితే ఈ పికెటింగ్ శాంతియుతంగా జరగ లదని ఉస్మానియాస్టూడెంట్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి హామీ నిచ్చారు.

హోటల్ యజమానులు జనవరికిముందు వున్న స్థాయికి రేట్లను విద్యార్థులకుమాత్రమే తగ్గించడానికి అంగీకరించారని, అందరికి దీన్ని వర్తింప చేయాలని కాదు కోమని; ఈ అంశంపైనే సంభాషణలు విఫలమైనవని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

విద్యార్థులు తమకోసమే ఆందోళన చేయడంలేదని, మొత్తంప్రజలకు ముఖ్యంగా తక్కువ వేతనాలు తెచ్చుకునే గుమస్తాలను దృష్టిలోవుంచుకొని జరిపినచర్చలు విఫలమైనవని ఆయన అన్నారు.

విద్యార్థులను సంతృప్తి పరచడంద్వారా మిగతా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం చేయవచ్చునని హోటల్ యజమానులు ఆశించడం తగదని ఆయన అన్నారు.

గత రాత్రి కస్టడీలో తీసుకొనబడిన

(మిగతా 3 వ పేజీలో)

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

నేను గుంటూరు-1, 2, సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, తెనాలి, మంగళగిరి నియోజక వర్గముల నుండి పార్లమెంటు సీటుకు ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. సదరు 6 లక్షల ఓటర్లను స్వయముగా కలియుట సాధ్యం కాలేదు. పత్రికలు, స్వర్ణకారులు, ఎన్.జి.ఓ.లు, రైతు కూలీల సమస్యలకై పోటీ చేయుచున్నాను గాన యావన్మంది తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రవేసి అఖండ విజయమును చేకూర్చ ప్రార్థిస్తున్నాను.

చుండూరు వెంకట సత్యనారాయణ.

పోలింగ్ తేది:
21-2-67

రాష్ట్రంలో చివరిదఫా పోలింగ్:

గుంటూరుకు రఘురామయ్య, చిత్తూరుకు ఆచార్య రంగా

శాసనసభకు మంత్రులు శ్రీయుతులు సుబ్బారెడ్డి, అప్పారావు, రాఘవులు పోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ ఫిబ్రవరి 19—

ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 21 వ తేదీన 114 అసెంబ్లీ నియోజకవర్గాలలోను, 16 లోకసభ నియోజకవర్గాలలోను పోలింగ్ జరుగనున్నది.

మరొక లోకసభ నియోజకవర్గంలో పాక్షికంగా పోలింగ్ జరుగుతుంది.

ఈ పార్లమెంటరీ నియోజక వర్గంలోనుంచి మొత్తం 54 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

అదేరోజున పోలింగ్ జరిగే నియోజకవర్గాలలో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొలుచుప్పల, పరిషత్ నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డి, అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నియోజక వర్గాలున్నవి.

114 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 418 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఆచార్య రంగా పోటీ చేస్తున్న చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోను, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య పోటీ చేస్తున్న గుంటూరు లోకసభ నియోజకవర్గంలోనుకూడా 21 వ తేదీనే పోలింగ్ జరుగనున్నది.

రాష్ట్ర మ్యునిసిపల్ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు పోటీచేస్తున్న సూజనీపురంలోను, పట్టికీ వర్కర్సు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు పోటీ చేస్తున్న గోపాలపురంలోను, మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పోటీ చేస్తున్న మంతెనలోను, స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పోటీ చేస్తున్న కోయిలకుంట్లలోను కూడా 21 వ తేదీనే పోలింగ్ జరుగనున్నది.

విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలో కూడా 21 వ తేదీనే పోలింగ్ జరుగనున్నది.

విజయవాడ తూర్పునియోజకవర్గంనుంచి డాక్టర్ టి.వి.ఎస్ చలపతిరావు, పశ్చిమనియోజకవర్గంనుంచి శ్రీమదుపిళ్ళ చిట్టి కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాపూరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు జగ్గయ్యపేట నుంచి, శ్రీ నీలం రాజశేఖరరెడ్డి సింగనమాల నుంచి, శ్రీ నాగిరెడ్డి అనంతపురం నుంచి, శ్రీ గొలుచుప్పల పోంపేట నుంచి పోటీ చేస్తున్నారు

శ్రీ కృష్ణంరాజు పోటీచేస్తున్న తుని లో శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ పోటీ చేస్తున్న తణుకులో, శ్రీ వి. బి. రాజు పోటీ చేస్తున్న సిద్ధిపేటలో, శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య పోటీ చేస్తున్న సత్తెనపల్లిలో, శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు పోటీ చేస్తున్న ఉంగుటూరులో, ప్రాంతీయసంఘం చైర్మన్ శ్రీ హయగ్రీవాచారి పోటీ చేస్తున్న ఘనాపూర్‌లో, శ్రీ కె.వి. నారాయణరెడ్డి పోటీ చేస్తున్న కమలాపూర్‌లో అఖరిరోజున పోలింగ్ జరుగుతుంది.

మధోల్‌లోకూడా అఖరిరోజుననే పోలింగ్ జరుగుతుంది

అసెంబ్లీ నియోజకవర్గాలు

శ్రీకాకుళంజిల్లా: ఇచ్ఛాపురం, సోంపేట, పెక్కులి, హరిశ్చంద్రపురం నరసన్నపేట, నగిరికటకం, శ్రీకాకుళం.

విశాఖపట్నంజిల్లా: మాడుగుల, గొంప, చోడవరం, అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట (షెడ్యూల్డుకులాలు) నరసీపట్నం.

తూర్పు గోదావరి: జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, పంపర, కాకినాడ.

పశ్చిమగోదావరి: ఏలూరు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, దెందులూరు, లూరు, గోపాలపురం (షెడ్యూల్డుకులాలు) చింతలపూడి.

కృష్ణాజిల్లా: జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ (హరిజన)విజయవాడ(పశ్చిమం) మైలవరం, తిరువూరు, నూజివీడు.

గుంటూరుజిల్లా: తెనాలి, గుంటూరు-1, గుంటూరు-2, మంగళగిరి, తాడికొండ, సత్తెనపల్లి, పెదకూరపాడు.

నెల్లూరుజిల్లా: అల్లూరు, కోవూరు, అత్మకూరు, రాపూరు, నెల్లూరు, సర్వేపల్లి (షెడ్యూల్డుకులాలు) గూడూరు

చిత్తూరుజిల్లా: పీలేరు (షెడ్యూల్డుకులాలు), చిత్తూరు, బంగారుపాలెం(షెడ్యూల్డుకులాలు) కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లి.

కడపజిల్లా: కడప, బద్వేలు, పైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల.

అనంతపురం: కల్యాణదుర్గ (షెడ్యూల్డుకులాలు) ఉరవకొండ, గుత్తి, సింగనమల, అనంతపురం, తాడిపత్రి.

కర్నూలుజిల్లా: కోయిలకుంట్ల, ఆళ్ళగడ్డ, పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం.

మహబూబ్‌నగర్ జిల్లా: మహబూబ్‌నగర్, వనపర్తి, అలంపూర్, గద్వాల్, అమరచింత, మక్తల్ కొడంగల్.

మెదక్ జిల్లా: సదిపేట, గజ్వేల్(షెడ్యూల్డుకులాలు), నర్సాపూర్

నిజామాబాదు జిల్లా: ఆర్మూరు, బాన్సువాడ, జుక్కల్, బధ్రన్. నిజామాబాద్.

(మిగతా 3వ పేజలో)

విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గపు ఓటరు మహాశయులకు

విజ్ఞప్తి

మన నియోజకవర్గములో 77 వేల ఓటరులు ఉన్నారు. అందరిని స్వయముగా కలిసికొని "కాంగ్రెసును ఎందుకు గెలిపించాలి" అనే ఆశ రేకముల కరపత్రాలు అందరికి అందచేసి వారి సహాయము అర్థించాలని కోజూ 12 గంటలు పైగా యింటింటికి తిరిగినాను. అయినప్పటికి అక్కడక్కడ కొంతమందిని కలిసికొనుటకు వీలు లేకపోయినది. అట్టివారికి ముఖ్యముగా విజ్ఞప్తిచేయుచున్నాను. స్వయముగా వచ్చి కలిసినట్లుగానే భావించి తమ పవిత్రమైన ఓటు ముద్రను "కాడి. జోడెద్దుల" గుర్తుమీదనేవేసి కాంగ్రెసుకు అఖండ విజయము చేకూర్చగలందులకు ప్రార్థించుచున్నాను.

పోలింగు తేదీ 21—2—67

జై హింద్

మీ సహచరుడు

విజయవాడ.
19—2—67

డా॥ T. V. S చలపతిరావు,
కాంగ్రెస్ అభ్యర్థి

1967 ఫిబ్రవరి 20 సోమవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : తె॥ 5-58 ఆరుద్ర: తె॥ 5-24
వర్జ్యం : ప॥ 1-29 నుంచి 3-7 వరకు

* * *

1967 ఫిబ్రవరి 21 మంగళవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : తె॥ 5-19 పునర్వసు : తె॥5-28
వర్జ్యం : సా॥ 5-24 నుంచి 7-00 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మిజో పౌరులకు రక్షణ

మిజో కొండల జిల్లాలో భారత సైన్యం అతి క్లిష్టమైన కార్యం నిర్వహించింది అయిదు వారాలలో సుమారు నలభై, యాభై వేలమంది మిజోపౌరులను వారు తరతరాలుగా నివసిస్తున్న చెదురుమదురు గ్రామాల నుంచి తరలించి. రాకపోకల మార్గాలకు దగ్గరలో వున్న ప్రాంతాలలో పునరావాసం కల్పించింది.

ఈ కార్యక్రమానికి భారత సైన్యం "ఆపరేషన్ సెక్యూరిటీ" అని పేరు పెట్టింది. మిజో జిల్లా విశాలమైనది; కొండలతో కూడినది. రాకపోకలకు సరియైన మార్గాలు లేవు. సరిహద్దులకు దగ్గరలో వున్న గ్రామాలు అక్కడొకటి, ఇక్కడొకటిగా చెల్లాచెరుగా వుండి, త్వరగా చేరడానికి వీలైనవిగా లేవు దీనివల్ల మిజో నేషనల్ ఫ్రంటుకు చెందిన తిరుగుబాటుదార్లు ఈ గామాలలోని పౌరులను భీతావహులను చేసి దౌర్జన్యకాండను యథేచ్ఛగా సాగిస్తున్నారు అంతేకాక, మిజో విద్రోహులు చెదురు వాటుగా వున్న ఈ గ్రామాలను తమ స్థావరాలుగా చేసుకుని, దోచుకుని తమ విద్రోహ చర్యలను సాగిస్తున్నారు.

ఇందువల్లనే భారత సైన్యం జనరల్ మానెక్ షా నాయకత్వాన "ఆపరేషన్ సెక్యూరిటీ"ని ప్రారంభించింది దూరదూరంగా వున్న గ్రామాలనన్నిటిని ఖాళీ చేయించింది. వాటి పౌరులకు తమకు అందుబాటులో వుండే విధంగా కొన్ని కొత్తగ్రామాలలో నివాసం ఏర్పాటు చేసింది దీనివల్ల మిజో విద్రోహులు ఎండిన చెరువులో కప్పలు బయటపడిన విధంగా బయటపడిపోతారు. అప్పుడు వారిని తేలికగా పట్టివేయవచ్చు.

భారత సైన్యం ఇంత భారీఎత్తున "భద్రతా చర్యలను" సాగించడాన్నిబట్టి మిజో విద్రోహులను అణచివేయడం ఇంకా పూర్తి కాలేదని భావించవలసి వస్తున్నది వారి నాయకులలో కొందరు ముఖ్యులైనవారిని ఇటీవల పట్టుకోవడం జరిగింది. కొందరు తమంతట తామే పట్టుబడ్డారు. ఇందువల్ల మిజో నేషనల్ ఫ్రంటు బలహీన పడిందనడంలో సందేహంలేదు. భారత సైన్యం అమలు జరిపిన "భద్రతా చర్యల" ఫలితంగా, మిగతా విద్రోహులను అణచివేయడం కూడా అనతికాలంలో సాధ్యం కాగలదని ఆశించవచ్చు

కొత్త ప్రాంతాలలో నివాసం ఏర్పాటు చేయబడిన మిజో పౌరులకు జీవనాధారం కల్పించడం అన్నిటికంటె క్లిష్టమైన పని. కొత్త పరిసరాలకువారుఅలవాటు పడడాన్కి కొంతకాలం పట్టక తప్పదు వారిలో ఇది కొంత అశాంతిని కూడా కలిగించవచ్చు వారి రక్షణ మొదలైన బాధ్యతలు వహించిన భారత సైన్యం వారిపట్ల ఎంతో జాగరూకతతో, సంయమనంతో వ్యవహరించవలసి వున్నది.

మిజో జిల్లాపైనే కాదు, మిగతా గిరిజన ప్రాంతాల విషయంలో కూడా అస్సాం ప్రభుత్వం మొదటి నుంచి శ్రద్ధ వహించి వున్నట్టయితే ఈ సమస్య ఏర్పడేదికాదు. వారి అభివృద్ధిని గురించి ఏమీ పట్టించుకొనకపోవడమే మిజో జిల్లాలో తిరుగుబాటు బయలుదేరడానికి, మిగతా కొండ జిల్లాలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ ఉత్పన్నం కావడానికి కారణమని పెక్కుమంది భావిస్తున్నారు. ఈ ఆరోపణ నిజమైతే, ఇకనుంచి అయినా ఈ తప్పిదాన్ని సవరించుకొనడానికి బృహత్ప్రయత్నం జరగాలి. అస్సాం నుంచి విడిపోయి ఏర్పడనున్న గిరిజన రాష్ట్రంలో మిజో జిల్లాను కూడా చేర్చి, దాని అభివృద్ధి సమస్యలపై చూపవలసిన శ్రద్ధను చూపినట్టయితే, మిజో నేషనల్ ఫ్రంటు తీవ్ర వాదాన్ని పూర్తిగా రూపు మాపివేయడం తులభం కాగలదు.

పాడి పంటలు

సంకర సజ్జ — రైతులకు ముఖ్యమైన సూచనలు

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు చెందిన కొంత మంది ఉద్యోగులు ఈ మధ్య మా జిల్లాలో మారుమూల వున్న గ్రామాలకు కూడా పోయి అక్కడ "ఓటర్ల"ను హైబ్రిడ్ పీజోత్పత్తిదారులను కలుసుకుంటుంటే - మీరే పార్టీ అని అడుగుతూ వుంటే మాకే సమాధానం చెప్పాలో పాలుపోలేదు. దీనికి సమాధానం ఒక వృద్ధిరైతు ఒక పూటలో యిచ్చారు. మా పార్టీని ఆయన ఆడ - మగ పార్టీ అన్నారు. ఆ పూట్లో హైబ్రిడ్ ఆడ - మగవి తన్నాలను పీజోత్పత్తికిగాను ఎత్తుతూ వున్న రైతు మాకీ నామకరణం చేశారు. అవును. ఆ రైతు అన్నట్టు ఆడ మగలేనిదే ఈ ప్రపంచ సృష్టి అనేదేలేదు. మేలురకపు ఆడ మగలను సంకరపరిచడం ద్వారా లభించినదే సంకర విత్తనం. ఆ విత్తనమే అత్యధిక దిగుబడి నివ్వగలదు. అరోజు కారోజు ఈ విత్తనాలను రైతులు వాడుతున్నారు. అందుకనే ఆ నాటికి నాటికి ఆడ - మగ పార్టీ అంటే అభిమానం ఎక్కువ కాబోచ్చింది. అందరకు మా హృదయ పూర్వక అభివందనాలు. ఈ జనరల్ ఎన్నికల సందర్భంలో మీరే పార్టీవారికి ఓట్లు యిచ్చినప్పటికి ఈ హడావిడిలో మా పార్టీని మర్చిపోరాదని మనవి. అయితే మేము ఓట్లను అడగడం లేదు. మా పార్టీ తరపున యిచ్చే ఈ క్రింది సలహాలను పాటించాలని. తద్వారా మీరు ఎక్కువ దిగుబడి సాధించాలని మా అభిలాష. మీరు సజ్జ. మొక్కజొన్న, వరి ఎప్పుడు నాటినది వెంటనే తెలియపర్చండి.

భారతదేశంలో తైచుంగ్ నేటివ్-1 వరి రకాన్ని అనతికాలంలో లక్షలాది ఎకరాలలో వేలాది రైతులు పండించడానికి గణనీయమైన కృషి చేసిన డాక్టరు గూడూరి వెంకటచలంగార్కి భారత రిపబ్లిక్ రాష్ట్రపతియే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవసందర్భంలో రైతులోకానికి వారు చేసిన సేవను గుర్తిస్తూ "పద్మశ్రీ" బిరుదు ప్రసాదించారు. ఇది భారత వ్యవసాయ శాస్త్రజ్ఞులకు రైతులకు నిజంగా గర్వకారణమైన విషయం. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు ఆదినుంచి అనన్య సేవచేస్తూ వచ్చిన ఈయనకు "పద్మశ్రీ" బిరుదు ప్రదాన సందర్భంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఉద్యోగ బృందం తరపున పీజోత్పత్తిదారు లందరి తరపున అమితానందంతో డాక్టర్ చలంగారికి జేజేలు చెబుతున్నాం.

మేనేజింగు డైరెక్టర్‌గా డాక్టర్ చలం నియామకం

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు ఆదిలో జనరల్ మేనేజరుగా పనిచేసి. దానికి రూపురేఖలు దిద్ది రైతులకు సంకర జాతి విత్తనాలను అందించడంలో కృషి చేసి మన్ననలను పొందిన డాక్టర్ గూడూరి వెంకటచలంను భారత ప్రభుత్వం ఈ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఆయన ఈ పదవిని జనవరి నెల మూడవ వారంలో స్వీకరించారు. అంతకు ముందు డాక్టర్ చలం భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ. సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖలో జాయింట్ కమిషనర్ (రాష్ట్రాల సమన్వయాధికారిగా) ఎని చేసేవారు. ఈ కార్పొరేషన్‌కు ప్రప్రథమ మేనేజింగ్ డైరెక్టరుగా నియమితులైన డాక్టరు చలం మీ అందరి తరపున కూడా అభినందనలను అందజేస్తున్నాం. ఈ కార్పొరేషన్ ద్వారా చలం చేతులమీద దినదిన ప్రవర్ధమానమై భారత రైతాంగానికి అనన్య సేవ చేయగలదని ఆకాంక్షిద్దాం.

ఐ. ఆర్. 8 తైచుంగ్ నేటివ్-1 వరి రకాలను పండించే రైతులకు సూచనలు

చాలామంది రైతులు ఈపాటికి ఐ. ఆర్. 8, అలాగే తైచుంగ్‌నేటివ్ —1 వరిరకాలను నాటు వేసే వుంటారు. ఐ. ఆర్. 8 వరి రకం తైచుంగ్ నేటివ్-1 రకం కంటె సుమారు 15 రోజులకు ఆలస్యంగా కోతకు వస్తుందని ఇదివరకటి సంచికలోనే తెలియపర్చాము. అందుచేత ఇంతవరకు నాటువేయని రైతులు, నారుపడి పోనివున్న పక్షంలో వెనువెంటనే నాటువేయండి. ఒకవేళ ఇంతవరకు నారు పోయకుండా వున్నచో ఇక ఇప్పుడు నారుపోసి నాటువేయడం వృథా ప్రయాస. అందుచేత ఆ విత్తనాలను జాగ్రత్తపర్చి వచ్చే ఖరీఫ్ కాలంలో పండించుకొనడం మంచిది

ఐ ఆర్. ఎనిమిది నారు అనుకున్నంత విస్తీర్ణంలో నాటుటకు సరిపోని పక్షంలో కొంచెం లుగా అంటే ఎనిమిది అంగుళాల (20 సెం. మీ) కొక మొక్క చొప్పున నాటాలి. తగిన ఎరువులు వేయాలి.

అలాగే స్ట్రెప్టోసైక్లిన్ మందును నీటిలో కలిపి చల్లాలి. విజయవాడ మా ఆఫీసులో స్ట్రెప్టోసైక్లిన్ మందులభిస్తుంది. గ్రాము ఖరీదు రు 1.60 లు (ఈ మందు తైచుంగ్‌నేటివ్-1 పైరుకు మాత్రం చల్లాలి) తైచుంగ్ నేటివ్ -1 వరిరకాన్ని గాని, ఐ. ఆర్ 8 వరి రకాన్ని విత్తనంగారకు ఎండించే రైతులు ఈ రకాలను ప్రక్కప్రక్కనే నాటరాదు. ఒకపడికి, మరొక పడికి మధ్య కనీసం పది అడుగులదూరం వుండాలి. అలాచేయని పక్షంలో రెండు రకాలకు సంకరమేర్పడి స్వచ్ఛత కోల్పోవడం జరుగుతుంది. అందుచేత ఇలా రెండు రకాలు నాటినచో ఆ సరిహద్దులందు పది అడుగులమేర పంటను వేరుగా కోసి మార్చాలి. ఆవిత్తనాలను ఈరకం విత్తనాలలో కలుపకుండా జాగ్రత్త పడాలి.

సంకర మొక్కజొన్న నాటడంలో తికమక

ఎవరైనా ఏదైనా కొత్త పద్ధతిని అవలంబించి నప్పుడు కొంచెం తికమక పడడం సహజం. అదే జరిగింది సంకరమొక్కజొన్ననాటడంలో, వరికోసిన తర్వాత మాగాణి భూములలో. ముఖ్యంగా నల్లరేగడి భూములలో సంకర మొక్కజొన్న నాటడంలో చాలామంది తికమక పడుతున్నారు. అసలు ఈ విధంగా మాగాణిలో మొక్కజొన్న పండించడం చాలామందికి కొత్త. విత్తనాలను విత్తిన తర్వాత నీరు పెట్టాలా, నీరుపెట్టి విత్తాలా, అయితే ఎలా విత్తాలి అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి ప్రతి వారికి. ఇప్పటి చరకు నాటిన రైతు సోదరుల అనుభవాన్ని బట్టి బోదెలు వక్కగాచేసి ఆ బోదెలలో గింజలునాటి, (12 అంగుళాల కొకటి) కడవలతో నీరు పోసినచో ఆ మొక్కలు బాగా మొలకెత్తి ఏపుగా పెరుగుతాయి. బోదెలు తడిసినచో నేల తడి ఆరడం ఆలస్యంకావడం మొక్కలు అంత ఏపుగా రావడంలేదు. ఇక బోదెలలో గింజలు నాటి. నీరు పదిరినప్పుడు కొన్నిచోట్ల మరీసీపెప్పుపైపోయి గింజలు కుళ్ళిపోవడం జరుగుతుంది. ఉదు,కాస్త క్షువైనా గ్యారంటీగా గింజలు మొలిచి ఏపుగా పెరుగాలంటే ప్రతి నాటినట్టుగా గింజలువేసి, కుండపోత పోయడం ఉత్తమమైన ఎదతి అని చెప్పవచ్చును.

నల్లభూములలో నీరు కట్టుట లేదా నీటిని పారించుట ఒక కళ అనే చెప్పాలి. మొక్కజొన్నకు నీరు పెట్టేటప్పుడు ఎక్కువగాను, తప్పువగాను పెట్టరాదు. సరిపడినంత మాత్రమే పెట్టాలి. ఒకవేళ కొంచెం నీరు ఎక్కువ పెట్టినా అ నీటిని వెనువెంటనే బయటకు పోగొట్టే విధంగా పుడుగు బోదెలను ఏర్పాటు చేయాలి. అలా చేయనిపక్షంలో పైరు పిడిగా దెబ్బతినిపోతుంది. సాధ్యమైనంత వరకు ప్రతి 60 అడుగుల కొక నీటిబోదెను వేసి అలాగే అడ్డంగా 100 అడుగులకొకపుడుగుబోదెను వేసుకొంటే అప్లాటుకు అనుకున్నంత మేర సరిపడినట్టుగా నీరు కట్టడానికి వీలుగా వుంటుంది.

ఇలాగే మొక్కజొన్నలే కాకుండా హైబ్రిడ్ జొన్న, హైబ్రిడ్ సజ్జ పండించే రైతులెల్లరు పదులను తయారుచేస్తే నీరు నిలువవుండి పైరుకు దెబ్బతగులకుండా ఫుటుంది. దాదాపు నూటికి 90మంది ఈపాటికి సజ్జనాటు చేసేవుంటారు. 1967 జనవరి మొదటి రెండు వారాలలో నాటిన పదులలో సజ్జ అడమొక్కలు ఈపాటికి చెదురుమదురుగా (నూటికి అయిదారు చొప్పున) పూతకు వచ్చి

(మిగతా 8 వ పేజీ)

"పద్మశ్రీ" వెంకటచలంకు సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 19—నేషనల్ సీడ్సుకార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్‌డాక్టర్ గూడూరు వెంకటచలంకు "పద్మశ్రీ" బిరుదు ఇవ్వబడిన సందర్భంలో విజయవాడ నేషనల్ సీడ్సు కార్పొరేషన్ అధికార్లు, సిబ్బంది. ఆయనకు నిన్న ఇక్కడ సన్మానం చేశారు.

సన్మానసభ అలంకార్ టాకీస్ రూఫ్ గార్డెన్సులో శ్రీ ఎస్. ఎస్. ఆర్. అంజనేయులు చౌదరి అధ్యక్షతన జరిగినది.

నేషనల్ సీడ్సు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ టి. రామచంద్రరావు, ఆఫీసర్ ఇన్‌చార్జి శ్రీ ఎం.బి.ఎస్. మూర్తి అగ్రికలచరల్ ఇంజనీర్ శ్రీ పిరిడి. ఆల్‌ఇండియా రేడియో వ్యవసాయకార్యక్రమ నిర్వహణాధికారి శ్రీ జి. సత్యనారాయణ. శ్రీ ఎస్.ఎస్. ఆర్. అంజనేయచౌదరి ప్రభృతులు డాక్టర్ చలంకు శుభాకాంక్షలు తెలిపారు.

తైచుంగ్ నేటివ్-1 వరిరకం భారతదేశంలో ప్రవేశపెట్టి అధికోత్పత్తి కృషిచేసిన శ్రీ చలం సేవలను కొనియాడారు.

నేషనల్ సీడ్సు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు వెంకటచలం గత వారం రోజులలో హైదరాబాద్, నిజామాబాదు, కర్నూలు, కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో పర్యటిస్తూ తమ కార్పొరేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న బీజోత్పత్తి క్షేత్రాలను పరిశీలించారు.

శ్రీ చలం ప్రసంగిస్తూ అన్ని జిల్లాలలోను బీజోత్పత్తికిగాను మొక్కజొన్న, 1500 ఎకరాలలోను, సంకరసజ్జ 2400 ఎకరాలలోను, సంకర జొన్న 400 ఎకరాలలోను, ఐ. ఆర్. ఎనిమిది అనే కొత్త వరి వంగడం, 1200 ఎకరాలలోను, ఆసిరియా మ్యుటెంటి అనే కొత్తరకపు పేడుశనగ 600 ఎకరాలలోను దాదాపు వెయ్యిమంది రైతులు పండించడానికి పూనుకొన్నారని తెలియజేశారు.

రాబి కాలంలో సంగం జాగర్లమూడి, గన్నవరం, బుద్ధవరం, చెర్లిపాడు, ఉంగుటూరు, అత్తాడ, అయినంపూడి, హనుమాన్ జంక్షను పిప్పర, అదంట గ్రామాలలో వందలాది ఎకరాలలో వేయబడిన ఆయా పైరులను అదున పరీక్షించి, పైరులు తృప్తికరంగా వున్నట్టు తెలిపారు.

ప్రస్తుతం అయాజిల్లాలలో పండిస్తున్న గంగా 101, గంగా 103 అనే సంకర మొక్క జొన్న, సంకర సజ్జ. విత్తనాలను నీడ్సు కార్పొరేషను గత సంవత్సరం అనావృష్టికి లోనైన బీహారు, ఉత్తర ప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలకు పంపగలమని డాక్టర్ చలం తెలియచేశారు.

సర్కారు జిల్లాలలో మొక్కజొన్న, సజ్జ, జొన్న, వరి కోసిన తర్వాత పండించడం రైతులు క్రొత్త అయినా పైరులు సంతృప్తికరంగా వున్నాయని తెలిపారు.

ఈ బీజోత్పత్తి కార్యక్రమంలో కృష్ణా జిల్లా రైతులు అగ్రస్థానం వహించారని, గన్నవరం సమితిలో ఈ విత్తనాల ఉత్పత్తికిగాను వెయ్యి ఎకరాలలో పండించడానికి రైతులు ముందుకు రావడం విశేషమని ఆయన వివరించారు.

ఈ విత్తనాలు సూర్పిడిచేసి, మందులతో శుద్ధిచేసి సంచులలోపోసి కుట్టడం తదితర పనులన్నీ యంత్రాలతో చేయించడానికి గాను ప్రొసెసింగ్ యూనిట్లను నిజామాబాదు, హైదరాబాద్, విజయవాడ, గన్నవరం, తెనాలి, తాడేపల్లి కేంద్రాలలో ఏర్పాటుచేయడానికి కార్పొరేషన్, ఇంజనీరు, శ్రీ విరిడి కృషిచేస్తున్నారని శ్రీ చలం తెలియజేశారు.

మార్చి నెలలో ఆంధ్రదేశంలో కేంద్ర ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ శివ రామన్ పర్యటిస్తారని కూడా తెలియజేశారు.

ఇజ్రాయెల్ కాన్సల్ జనరల్ శ్రీ రూబెన్ దాఫ్ని ఫిబ్రవరి 17 వ తేదీన మాట్లాడుతూ. తమ దేశంలో దౌత్య సంబంధాలను నెలకొల్పుటనే విషయమై ఇండియా ప్రభుత్వం తన విధానాన్ని పునరాలోచన జరపవలసిన అవసరాన్ని వ్యక్తపరచినట్టు వూహా వార్త.

ఏటి (నది) నీటి సమీపములో వేయు పుచ్చకాయ, దోసకాయలు (కిద్దవటం) చెట్లు వేయుటకు మంచికాపు ఇచ్చుటకు ఏ ఎరువులవాడి పెంచవలెనో తెలుసుకోరుతున్నాను. చెట్లుపెంచుటకు క్రమపద్ధతులు తెలుపగోరుతున్నాను.

ప్రత్యుత్తరం: మీరు చెప్పిన పంటలన్నీ సాధారణంగా ఏటివద్దన వండ్రు మట్టిలో వేస్తారు. వీటికి వేరే ఎరువులను వాడరు. అయినప్పటికీ కొన్ని కొన్ని ఋతువులలో వండ్రు బాగావట్టనియెడల ఆ పాదులు మొదట్లో కాల్షియం అమోనియం నైట్రేట్ నీళ్ళలో కరిపివేసిన యెడల చెట్టుకు బలం ఇస్తుంది. పాదులు పెట్టేముందుగా తయారు చేసే గోతులలో సూపరు, పొటాషు కూడా వేసినట్టయితే సకాలంలో క్రమంగా కాపుకువస్తాయి.

జనవాక్యం

ఉపాధ్యాయేతర సిబ్బందికి కరవుభత్యం పెంపుదల వర్తింపుకు విజ్ఞాపన

లోగడ పెన్షన్ ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు కరవుభత్యం పెంచినపుడు మా సిబ్బందికి కూడా ఆ సౌకర్యాలను కలుగచేశారు.

కాని, గత నెల ఒకటవతేదీ నుంచి, వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి జి. ఓ. ఎం. ఎస్. నెంబరు 20/30-1-67 ప్రకారం కరవుభత్యం ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులతోపాటు మా సిబ్బందికి కలుగచేయలేదు.

ప్రభుత్వంవారు మా యందు దయవుంచి ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా దానిని వర్తింపచేసి, ఆ సదుపాయాలను కలుగచేయవలసినదిగా అభ్యర్థిస్తున్నాను.

టి. నరసింహారావు,
కార్యదర్శి, శ్రీ కరభద్యుగుప్త హిందు హైస్కూలు నాన్-టీచింగ్ స్టాఫ్, సత్తెనపల్లి.

* * *

కూలీలుగా మారిన చేనేత కార్మికులు

లక్షలాది విలువచేసే చేనేత వస్త్రాలను కొనేవారు లేక రేపల్లె శాలువాకారు నిల్వలు వుండిపోయాయి. ఈ వస్త్రాల నిల్వలతో చేనేత కార్మికులకు పనులు లేకుండాపోయాయి.

దీనితో చెరుకుపల్లి, భట్టిప్రోలు, పేటేరు, అయిలవరం తదితర గ్రామాలకు చెందిన అయిదువందల చేనేత కార్మిక కుటుంబాలవారు తాడికొండపొన్నెకల్లు తరలిపోయి మిరప తోటలలో కూలీలుగా కాలం గడుపుతున్నారు.

మిరప తోటలలో కూలీలుగా వీరి బాధలు వర్ణనాతీతంగా వున్నాయి. వారి బాధలను చూడలేక రైతులు "బాబా, కాలమహిమ!"అంటూ ఓదారుస్తున్నారు. ఎప్పటి కూలి అప్పుడే ఇచ్చి వారు అదుకుంటున్నారు.

చేనేత కార్మికుల ఇక్కట్లను తీర్చడానికయినా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేనేత సొసైటీలకు ఇవ్వవలసిన రిబేటులను వెంటనే విడుదల చేసి. మా వృత్తులను మేము తిరిగి చేపట్టడానికి తోడ్పడవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

కవుతరపు కోటిస్వామి,
కార్యదర్శి, చేనేత కాంగ్రెసు, అయిలవరం.

* * *

విజయవాడ మునిసిపల్ సిబ్బందికి మరొక సహకార సంస్థ

విజయవాడ మునిసిపల్ సిబ్బందికి నెలసరి వాయిదాలలో తీర్చే పద్ధతిపై అప్పులు ఇచ్చే సహకార సంస్థను 30 సంవత్సరాల క్రిందట నెలకొల్పారు. 1937 సంవత్సరంలో మునిసిపాలిటీ స్థాయికి ప్రస్తుతపు స్థాయికి రేడా వున్నది. ఉద్యోగుల సంఖ్య పెరిగినది. ఒక్క సహకార సంఘమే సంవత్సరానికి నాలుగు లేక అయిదు పర్యాయాలు అప్పులిస్తూ వుండడం వలన వేల సంఖ్యలోగల ఉద్యోగులందరికి సమానావకాశాలు సకాలంలో లభించవు.

సుపీరియర్ ఉద్యోగులకు విడివిడిగా వుండే అవకాశం బైలాచట్టంలో ఉన్న వేరొక నామకరణం జరిగినది. లోగడ పాలకవర్గం సర్వసభ్య సమావేశంలో సంఘ విభజనను గురించి ప్రవేశపెట్టిన అంశాన్ని సభ్యుల అభిప్రాయ సేకరణ జరుగక ముందే ప్రస్తుత పాలకవర్గంవారు తొలగించారు.

రిజిస్ట్రియవర్లకు రెండు సంఘాలు వున్నట్టు, సుపీరియర్ ఉద్యోగులకు వేరొక సంఘాన్ని రిజిస్టరు చేస్తే ఉద్యోగులు అందరికి రెండు సంఘాల ద్వారా సహాయం లభిస్తుంది.

పి. రామకోటేశ్వరరావు,
చీఫ్ ప్రమోటర్, విజయవాడ-2

* * *

విజయవాడలో క్రీడాస్థలం కొరత

మనరాష్ట్రం అన్ని ప్రాంతాలకంటె క్రీడలలో వెనుకబడి వున్నది. ఈ విషయంలో ప్రభుత్వంకాని, పురపాలక సంఘం కాని తగిన శ్రద్ధ చూపడంలేదు. కనీసం క్రీడాభిమానులు ఎవరయిన తమ స్వంత ఖర్చుతో క్రీడాభివృద్ధికి పాల్గొన్నా, వారికి కావలసిన ప్రోత్సాహం ఇవ్వకపోవడం విషయం అలా వుంచి, వారి పురోభివృద్ధికే ఆటంకాలు కలిగిస్తున్నారు. ఈ కారణంగా అనేక పోటీలను నిర్వహించడానికే వీలుకుదరడం లేదు.

విజయవాడలో క్రీడలకు అనువయిన మైదానాలు నాలుగు వున్నాయి. కాని వీటిలో ఏ ఒక్కటి టోర్నమెంట్ కాని, మ్యాచ్‌లు కాని నిర్వహించడానికి వీలులేకుండా వున్నది.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కొంతవరకు క్రీడలకు అనువుగా వున్నది. అయితే, ఈమైదానంలోపోటీలునిర్వహించడానికి రోజుకు 50 రూపాయలు అద్దె చెల్లించాలి. ఈ ఖర్చిస్థలంలో ఎటువంటి సదుపాయాలు లేవు. ఒక వీరు ధూమివరె వుంటుంది. సాధారణంగా ఇతర ప్రాంతాలలో ప్రథమ శ్రేణి క్రీడాకారులు ఆడే స్టేడియంకు కూడా రోజుకు రు. 50 అద్దె లేదు. క్రీడాకారులకు అన్ని సదుపాయాలను కల్పించి, తమ మనుషులకు సహాయంగా ఇచ్చి రోజుకు అయిదు లేక పది రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారు. మన పోలీసు పేరేడ్ గ్రౌండ్‌కు ఎందుకు ఇంత పెద్ద మొత్తాన్ని వసూలుచేస్తున్నారో అర్థం కావడంలేదు.

స్టేడియం గ్రౌండ్సును ఇటివరకు స్పెషల్ ఆఫీసరు వున్నప్పుడు ప్రజలవద్దనుంచి చందాలు వసూలుచేసి దానిని మంచి క్రీడాస్థలంగా చేయవచ్చని సంకల్పించారు. ప్రజలు కూడా తమ పిల్లలకు స్టేడియం ఏర్పడుతుందని ప్రోత్సాహం ఇచ్చారు. కాని, నేటికి స్టేడియం తయారు కాక. అధ్వాన్న స్థితిలో వున్నది.

టింఖానా గ్రౌండ్సు నగరంలో గల ముఖ్య మైదానాలలో ఒకటి. టింఖానా క్లబ్బు పాలకవర్గంవారు దీనిని వ్యాపార సంస్థలకు ఇవ్వడంవల్ల క్రీడాకారులకు, టోర్నమెంటులను నిర్వహించే వారికి ఉపయోగపడడంలేదు.

రైల్వే గ్రౌండ్సును ఇటివరకు సత్యనారాయణపురంలో రైల్వేవారు తయారుచేశారు. ఇది తమ రైల్వేవారికి మాత్రమే ఉపయోగపడుతున్నది. ఇతరులకు అద్దెకు ఇచ్చినా పెక్కు ఆంక్షలు, నిబంధనలు విధిస్తారు.

ప్రభుత్వంవారు, పురపాలకసంఘంవాడు, స్పోర్ట్స్ కౌన్సిల్, వివిధ క్రీడాధిపతులు ఈ విషయంలో శ్రద్ధ వహించి యువకులకు క్రీడామైదానాలు మంచి స్థితిలోఉంచడానికి సహకరించవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయంలో పెద్దలు కల్పించుకొనకుంటే రాష్ట్రంలోని క్రీడాకారుల స్థాయి దిగజారి, పోటీలు మొదలయినవి నిర్వహించే వారు ముందుకు రాక క్రీడారంగం హీనస్థితికి వస్తుంది.

పి. రామచందర్, పి. రాజగోపాల్,
విజయవాడ-3.

ప్రశ్నలు: ప్రత్యుత్తరాలు

నిర్వహణ: "పద్మశ్రీ" గూడూరి వెంకటచలం

కృష్ణ,
కేరాఫ్‌పండిత గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, మంటపాల, కృష్ణాజిల్లా.

ప్రశ్న : వైద్యమహాశయా, మా ఇంటి ముందు పెరడులో నిన్న సంవత్సరాల వయస్సుగల బొగడచెట్టు వున్నది. ఇప్పటికి రెండు కావులు మాత్రం చూచాము. రెండు నెలల నుంచి చెట్టు చివరికొమ్మలు ఎండిపోవడం మొదలుపెట్టినది. పైనుంచి ¾ భాగం కొమ్మలు ఎండి ఆకులు వడలి చెట్టు అందవిహీనంగా వున్నది. ఇంకా కొద్దికాలంలో మొత్తం చెట్టు చనిపోవునేమోనని అనుమానంగా వున్నది. ఇందుకు కారణంలో పాటు దయచేసి నివారణకు మందును, దానిని వాడే విధానాన్ని పత్రికద్వారా తెలుపగలరు. బొగడచెట్టుకు 2½ గజాల దూరంలోవున్న నందివర్దన చెట్టు బాగానే పెరుగుతూ పూస్తున్నది.

ప్రత్యుత్తరం: నేను వైద్యుడిని కాను. కొన్ని సంవత్సరాల క్రిందట కొంతమంది సీపాలు కూడా పుచ్చుకొని వచ్చేవారు. మా శ్రీమతిగారు మనుషులకు వనికివచ్చే డాక్టరు కారని చెప్పి పంపడం జరిగింది. మీ బొగడ చెట్టుది పుల్లవిరుగుడు రోగం అనుకుంటున్నాను. ఎండిపోయినంతవరకు పడునైన కత్తితోనో రంపంతోనో కోసి బోర్డియో మిక్చరు మలాము కింద చేసి పెట్టవలెను. దానితో ఈ రోగానికి కారణభూతమైన బూజు చనిపోతుంది.

కె. హనుమంతరావు,
మచిలీపట్టణం.

ప్రశ్న : మా నిమ్మచెట్టుకు అకు అడుగు భాగాన నల్లటి గుడ్లు వున్నవి. కాయలు కాయడంలేదు కాయలు కాయడానికి, గుడ్లు తయారు కుంచకు నుంచి వచ్చి మైసూరు రాష్ట్రం నుంచివదానికి మందు సోమవారం "ఆంధ్రజ్యోతి" ద్వారా తెలియచేయండి.

ప్రత్యుత్తరం : గుడ్లు నశించుటకు డి. డి. టి పదిశాతముల పొడి నీళ్ళలో కలిపి చల్లవలెను. దానిలో గుడ్లు అన్నీ మాడిపోవును. అయితే ఎరగా చిన్నచిన్న చుక్కలుగా వున్న మాలథియాన్ చల్లవలెను. ఇలి మైటు లను సూక్ష్మాతి సూక్ష్మమైన క్రిములు అయిన అవివనిపోవును.

ఇక కాయలు కాయుట కొంచెము నీరు ఎండ గట్టి,సూపరుమొక్కకు చుట్టూ పళ్ళెములాగా కట్టి అందులో అరు అంగుళముల లోతున చేసి మట్టికప్పి తరువాత నీరు పెట్టవలెను. అకు ఎక్కువగావున్న అకుకూడా దూయాలి.

వై. వెంకటరమణ,
రాజమండ్రి.

ప్రశ్న : మా పెరటిలోని మిరపమొక్కలు పువ్వులకు చిన్నని పురుగులు నల్లగా వున్నవి. ఈ పురుగులు పువ్వులను నాశనం చేస్తున్నవి. అవి నశించడానికి ఏ మందు వాడవలెనో అది ఎక్కడ దొరుకునో పాడిపంటల ద్వారా తెలియపర్చవలెను.

ప్రత్యుత్తరం: ఎండ్రిన్‌గాని, డి. డి. టి 10 శాతముల పొడు గాని నీళ్ళలో కలిపి చల్లవలెను. ఇది మీ జిల్లా వ్యవసాయ శాఖాధికారి వద్ద దొరుకును. లేక పా, వాలేస్‌వారి దిపోలలో కూడా దొరుకును.

చేకూరి బంగారరాజు,
కేరాఫ్ అంబనాల, జాలివాల్ (పోస్టు)
మైసూరు రాష్ట్రం.

ప్రశ్న : మేము పశ్చిమ గోదావరి జిల్లా రాయచూరు జిల్లా సింధనూరు తాలూకాలో పొలాలు కొన్నాము. ధాన్యం బాగానే పండుతున్నది. కాని మా పొలంలో అక్కడక్కడ పచ్చుడు తెల్లగా పుప్పువలె పెరుగుకింద కడుతున్నది. దానికి పందిపెంట, గడ్డివేయమని ఇక్కడి రైతులు చెప్పగా వేస్తున్నాము, కాని పోవడంలేదు. జమ్ము కూడ వున్నది. వాటి నిర్మూలనకు మంచి సలహా గురించి ప్రార్థ

లక్సెట్టిపేటలో ఎన్నికల కొట్లాట: 20 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18—

ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేటలో గురువారం రాత్రి ఇరువురు అభ్యర్థుల అనుయాయుల మధ్య జరిగిన సంఘర్షణ సందర్భంగా 20 మందిని అరెస్టుచేశారు.

నేడిక్కడకు చేరిన పోలీసు సమాచారం ప్రకారం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జె. వి. నరసింగరావు అనుయాయులు ఇండిపెండెంట్ శ్రీ టి. రత్నాకరరావును బలపరుస్తున్న వారి మధ్య ఈ కొట్లాట జరిగినది

శ్రీ రత్నాకరరావు ఇంటివద్ద ఏర్పాటు చేయబడిన ఆయన ఎన్నికల కార్యాలయం వద్ద ఈ ఘర్షణ జరిగింది.

కాంగ్రెసు ఎం.ఎల్.సి శ్రీ జి.వి. సుధాకరరావు తన రివాల్వర్‌నుంచి రెండుగుండ్లు పేల్చాడట. దీనివల్ల ఒక కాంగ్రెసు కార్యకర్త తొడకు గాయం తగిలింది.

ఇండిపెండెంటు అభ్యర్థి అనుయాయులు కొన్ని గ్రామాలలో నైతికళ్ళ పూరేగింపు జరిపిన తర్వాత తిరిగి వస్తూ వుండగా సాయంత్రం పట్టణం బయట, శ్రీ నరసింగరావు అనుయాయులు వారిపై మొదట రాళ్లు రువ్వారట.

తర్వాత ఇండిపెండెంట్ అనుయాయులు కాంగ్రెసు అభ్యర్థి అనుయాయులపై దాడి చేశారట.

ఎన్నికల ప్రచారం అనంతరం జన్నారం నుంచి తిరిగి వస్తున్న కాంగ్రెసు ఎం.ఎల్.సి శ్రీ ఆర్.కిషన్ వున్న జీపుపై కూడా దాడి చేశారట. దాదాపు రాత్రి ఎనిమిది గంటలకు జరిగిన ఈ దాడిలో ఒక వ్యక్తి గాయపడ్డాడట.

రాత్రి పదిగంటల ప్రాంతంలో నరసింగరావు అనుయాయులు ఇండిపెండెంట్ అభ్యర్థి అనుయాయులపై ప్రతీకారం చేయగా అయిదుగురికి గాయాలు తగిలాయి.

ఆంధ్రలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 18— నియోజక వర్గాలు, ఓట్లు లెక్కించే తేదీలు:

ఫిబ్రవరి 22 ఉదయం 137 నియోజక వర్గాలు:

నాగూరు, సాలూరు, పునుకూరు, పాతపట్నం, చీపురుపల్లి, కొత్తూరు, ఇచ్ఛాపురం, పాడూరు, చింతపల్లి, చోడవరం, భోగాపురం, కాకినాడ, ఎలమంచిలి, తామరపర్వాడ, మాడుగుల, తాళ్ళరేవు, కాకినాడ, జగ్గంపేట, అనపర్తి, ఎల్లవరం, రాజమండ్రి, బూర్గంపూడి, పామర్రు, అమలాపురం, పెద్దాపురం, రాజోలు, కొత్తపేట, అత్తిలి, ఉండ్రుగుపూడి, దెందులూరు, పోలవరం, నరసాపూర్, ఆచంట, ఏలూరు, తణుకు, పరవరం, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, మచిలీపట్నం, మల్లేశ్వరం, జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు, సంతనూతలపాడు, పొన్నూరు, బాపట్లు, అద్దంకి, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, ఒంగోలు, గురజాల, గుంటూరు 1 కందుకూరు, నెల్లూరు, కావలి, దర్శి, ఉదయగిరి, కనిగిరి, వెంకటగిరి, పుత్తూరు, సత్యవేడు, పైలేరు, తుమ్పం, పలమనేరు, బంగారుపాళెం, తంబళ్ళపల్లి, కోడూరు, రాయచోటి, మదనపల్లి, పుంగనూరు, పులివెందుల, హిందూపురం, కదిరి, ధర్మవరం, నీరుగొండ, ఉరవకొండ, ఆలూరు, ఆదోని, కోడుమూరు, డోన్, కోయిలకుంట్ల, పాణ్యం, ఎర్రగొండపాలెం, అచ్చంపేట, కల్వకుర్తి, జడ్చర్ల, వనపర్తి, అలంపూరు, అమరచింత, కొల్లాపూరు, తాండూరు, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, ముషీరాబాద్, కైరతాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, సంగారెడ్డి, మెదక్, గజ్వేల్, సిద్దిపేట, అందూరు, నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, అర్మూర్, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, చిన్నూరు, మైదారం, కరీంనగరం, జగిత్యాల, మెట్‌పల్లి, హుజూరాబాద్, సిరిసిల్లా, వర్ధన్నపేట, నర్సంపేట, మంథని, పెద్దపల్లి, వరంగల్లు, పోచారం, కల్లు, పాలకుర్తి, డోర్నకల్లు, మహబూబాబాద్, మధిర, పాలేరు, ఖమ్మం, బూర్గంపాడు, తుంగతుర్తి, ఆలేరు, నల్గొండ, హుజూర్‌నగర్, రామన్నపేట.

ఫిబ్రవరి 23 — (మధ్యాహ్నం) 52 నియోజకవర్గాలు:

వార్వతీపురం, పాలకొండ, నరికిటకం, పాలకొండ, నరసింహపురం, భీమునిపట్నం, పిఠాపురం, పత్తిపాడు, కొవ్వూరు, తిరువూరు, నిడదవోలు, చిలకలూరిపేట, కూచినపూడి, ప్రత్తిపాడు, నర్సారావుపేట, అలూరు, మాచర్ల, పేటేరు, పేట్లబేరు, కాళహస్తి, వాయల్పాడు, రాజంపేట, లక్కిరెడ్డిపల్లి, మదనపల్లి, నల్లమడ, కళ్యాణదుర్గ, అనంతపురం, ఎమ్మిగనూరు, కర్నూలు, గిద్దలూరు, నాగర్‌కర్నూలు, షాద్‌నగర్, గద్వాల్, మక్తాల్, నాగర్‌మహబూబ్, అసిఫ్‌నగర్, సికింద్రాబాద్, కల్వకుంట్ల, యాకుత్‌పురా, నారాయణపేట్, అంబర్, రామాయంపేట, బోధన్, లత్తిపేట, మంథని, సుల్తాన్‌పూర్, జగిత్యాల, (పోటీ లేదుకాని లోకసభ నియోజక వర్గం ఓట్లను లెక్కిస్తారు) పెద్దపల్లి, కమలాపురం, నేరెడ్డి, హన్నపర్తి, వర్ధన్నపేట, మహబూబ్‌నగర్, మునుగోడు.

ఫిబ్రవరి 23 (ఉదయం) — 72 నియోజకవర్గాలు: బొబ్బిలి, పెద్దమ్నాపురం, పొందూరు, నరసన్నపేట, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, గొంపా, సర్వేపల్లి, విజయనగరం, విశాఖపట్నం-2, పాయకరావుపేట, శృంగవరపుకోట, పెద్దాపురం, కడియం, రామచంద్రపురం, అత్తవరం, నాగరం, పెనుగొండ, తాడేపల్లిగూడెం, చింతలపూడి, గోపాలపురం, ఉండి, పాలకొల్లు, పైలవరం, తైకలూరు, నందిగామ, విజయవాడ పశ్చిమ, తెనాలి, మంగళగిరి, గుంటూరు-2 తాడికొండ, దుగ్గిరాల, పెనుకొండ, మార్కాపురం, కొండపి, అత్తంకూరు, పొదిలి, రాపూరు, పర్చేపల్లి, నగరి, పుంగనూరు, మదనపల్లి, జడ్చర్ల, కడప, కమలాపురం, జమ్మలమడుగు, గుత్తి, పత్తికొండ, అళ్ళగడ్డ, నంద్యాల, మార్కాపురం, మహబూబ్‌నగర్, పరకాల, జడ్చర్ల, మెదక్, మహాబాద్, గండ్, సీతారాంబాగ్, బర్కిజార్ నర్సాపూర్, బాల్కొండ (లోకసభ ఓట్లను లెక్కిస్తారు) ఆలేరు, నేరేడ్, బస్వాడ, ఖానాపూర్, సిర్పూర్, బోథ్, చెరియాల్, భద్రాచలం, ఇల్లెందు, సూర్యాపేట, మిర్యాలగూడెం, నల్గొండ, తుంగతుర్తి, ఆలేరు, నల్గొండ, హుజూరునగరం, రామన్నపేట.

ఫిబ్రవరి 23 — (మధ్యాహ్నం) 26 నియోజకవర్గాలు.

పెద్దాపురం, పోలవరం, గజపతినగరం, తూకివలస, తణుకు, నూజివీడు, చింతలపూడి, అవనిగడ్డ, సత్తెనపల్లి, పెనుకొండ, కొవ్వూరు, గూడూరు, చిరుమర్తి, పెనుగొండ, గోరంట్ల రాయదుర్గం, తాడుపర్తి, నిడదవోలు, పర్లి, ఇందుర్తి, జనగాం, బాన్‌పూర్ దేవరకొండ.

లోకసభ ఓట్లను కూడా లెక్కవేసి ఫలితాలను ప్రకటిస్తారు.

అవనిగడ్డలో ఓట్లు వేయడానికి క్యూలో నిలబడ్డ లంబాడీ వనితలు

భారతీయ ఎగుమతుల ప్రోత్సాహానికి ప్రత్యేక కృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

భారత దేశపు ఎగుమతుల అభివృద్ధి కృషికి తోడ్పడడానికి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఏర్పరచే ప్రత్యేక విభాగం వెంటనే పని ప్రారంభిస్తుంది.

ఈ ఎగుమతుల అభివృద్ధివిభాగాన్ని ఏర్పరచడంలోగల ఉద్దేశ్యం భారత ఎగుమతి కార్యక్రమాలపాలిట్ మీ మాడుచేయడానికాదని ఎగుమతుల అభివృద్ధికి, ముఖ్యంగా అమెరికాలో సహాయకంగా మార్పిడి సాధ్యంకాదు విదేశీ మారక ద్రవ్యం ప్రాంతాలకు ఎగుమతులను పెంపొందించడానికి సాంకేతికసహాయాన్ని ఇవ్వడమని చెప్పబడుతున్నది

భారతదేశపు ప్రధాన ఎగుమతి సరకులగు తేయాకు, జనపనార, ఇనుపధాతువు విదేశాలలో పెద్ద మార్కెట్లను పెంచడానికి ఈ విభాగం ప్రయత్నిస్తుంది. ఎదిహరణకు జనపనార విషయంలో కొత్త పద్ధతులలో జనపనార ఉత్పత్తులను తయారుచేయడం సాధ్యం అవుతుందో కాదో పరిశీలించడం జరుగుతుంది. మొదటినుంచి భారతదేశం విదేశాలకు ఎగుమతిచేసే సరకులేకాక ఇతర రకాల సరకుల ఎగుమతి అవకాశాలుకూడా పరిశీలించబడతాయి. వాణిజ్య మంత్రిత్వశాఖకు ఇతరప్రభుత్వ సంస్థలకు సంహాలు ఇవ్వబడతాయి.

విజయవాడ, ఫిబ్రవరి 18— పట్టణంలోని రాడికల్ హ్యూమనిస్టుల అధ్యర్యాన నిన్న రాత్రి సత్యనారాయణపురం శివాలయం వద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ కప్పగంతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎన్. వి. బ్రహ్మం, మల్లాది వెంకటరామమూర్తి, గోరా గార్లు పార్టీ రహిత ప్రజాస్వామ్యం ఆవశ్యకతను గురించి తమ ఉపన్యాసాలలో వివరించారు

శ్రీ మధులిమాయేపై దౌర్జన్యం

దర్యాప్తు జరపవలసిందిగా హోం శాఖకు ప్రధాని ఇందిరాగాంధి ఆదేశం

మాంఛీర్, ఫిబ్రవరి 19 — మాంఛీర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయేపై జరిగిన దాడి విషయమై దర్యాప్తు జరపవలసిందిగా హోం మంత్రిత్వ శాఖను తాను కోరినట్లు శ్రీ మధులిమాయే సతీమణికి శ్రీమతి ఇందిరాగాంధి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

శ్రీ మధులిమాయేపై దౌర్జన్యం విషయంలో కేంద్ర నేర పరిశోధకశాఖ వారిచే దర్యాప్తు జరిపించవలసిందిగా దేశంలో వివిధ సంస్థలు, ప్రముఖులు ప్రధానిని కోరారు. శ్రీమతి చంపా లిమాయే కూడా పైవిధంగానే విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో చివరిదఫా పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

ఆదిలాబాద్ జిల్లా; మహోర్:

కరీంనగర్ జిల్లా; మంథెన, పెద్దపల్లి, మైదారం (షెడ్యూల్డు కులాలు), హుజూరాబాద్, కమలాపురం, ఇందుర్తి, మనకొండూర్, (షెడ్యూల్డు కులాలు)

వరంగల్లుజిల్లా: చెర్యాల (షెడ్యూల్డు కులాలు), జనగాం, మహబూబ్‌నగర్,

ఖమ్మంజిల్లా: భద్రాచలం (షెడ్యూల్డు జాతులు), బూర్గంపాడు (షెడ్యూల్డు జాతులు) ఇల్లెందు.

నల్గొండ జిల్లా: తుంగతుర్తి సూర్యాపేట (షెడ్యూల్డు కులాలు), హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, తలకుర్తి, నకిరేకల్, దేవరకొండ.

అతివాద, మితవాద కమ్యూనిస్టుల మధ్య తీవ్రంగా పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 19—రాష్ట్రంలో అతివాద, మితవాద కమ్యూనిస్టులకు తీవ్రంగా పోటీ 21 వ తేదీన జరుగనున్న మూడవదఫా పోలింగులో జరుగుతుంది. 18 లోకసభ, 114 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆరోజున పోలింగు జరుగుతున్నది.

రాష్ట్రం నుంచి లోకసభకు 17 మందివి, అసెంబ్లీకి 115 మందిని ఎన్నుకొనవలసి వున్నది అయితే, డాక్టర్ కె. ఎల్. రావు లోకసభకు, అసెంబ్లీకి మరొకరు ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో 114 అసెంబ్లీ, 16 లోకసభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతున్నది.

నాలుగు లోకసభ, 28 అసెంబ్లీ నియోజకవర్గాలలో అతివాద, మితవాద కమ్యూనిస్టులకు 21 వ తేదీన పోలింగ్‌లో తీవ్రంగా పోటీ జరుగుతున్నది.

వల్లగొండ, గుంటూరు, పశ్చిమగోదావరి, కృష్ణ, అనంతపురం, ఖమ్మం జిల్లాలు కమ్యూనిస్టులకుమంచి ప్రాభవంగలస్థానాలు.

మిర్యాలగూడెం లోకసభ నియోజకవర్గం లోను, దానికి సంబంధించిన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉభయవర్గం కమ్యూనిస్టులకు తీవ్రంగా పోటీ జరుగుతున్నది.

మిర్యాలగూడెం లోకసభ స్థానానికి అతివాద కమ్యూనిస్టు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు, మితవాద కమ్యూనిస్టు శ్రీ అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిలతో పాటు మరి ముగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

21 వ తేదీన జరిగే పోలింగ్‌లో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలున్నాయి.

శ్రీ తరిమెల నాగిరెడ్డి అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి, "మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిడదవోలు నియోజకవర్గానికి పోటీ చేస్తున్నారు.

నిడదవోలు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న శ్రీ నీలం రాజశేఖరరెడ్డి కేంద్ర రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డికి సోదరుడు. శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీ సంజీవరెడ్డికి బావమరిది

అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లుట్ల వెంకటేశ్వర్లు జగ్గయ్యపేట నియోజక వర్గానికి పోటీచేస్తున్నారు.

అయనకు ప్రత్యర్థులుగా జనసంఘం, కాంగ్రెసు, అతివాద కమ్యూనిస్టులు పద్దటప్పున్న ఇండిపెండెంటు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఈ నియోజకవర్గానికి కూడా ఎల్లుండి పోలింగు జరుగుతున్నది.

మిర్యాలగుడాలో గోపయ్య అనేవ్యక్తి హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 19— నల్గొండ జిల్లాలోని మిర్యాలగుడాలో కె. గోపయ్య అనే వ్యక్తిని 17వ తేదీ రాత్రి తరిమి, తరిమి బాది కొట్టినట్టు అధికార రేడియో తెలియవచ్చింది.

అతనిని బొమ్మనేని నరసయ్య మరి నల్గురు కాంగ్రెసు కార్యకర్తలు కొట్టినట్టు తెలియవచ్చింది.

గబగబా నిండుతున్న బ్యాలెట్ పెట్టెలు

బెంగుళూరు, ఫిబ్రవరి 19 — నేటి ఉదయం ఇక్కడ జరిగిన పోలింగ్‌లో బ్యాలెట్ పెట్టెలను నింపంలో గాంధినగర్ పోలింగ్ కేంద్రాలు విజయ వరపర సాధించాయి.

ఈ నియోజకవర్గంలో మొత్తం పన్నెండు మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అందుచేత పొడవైన బ్యాలెట్ పేపర్లు ఇచ్చారు

ఈ పోలింగ్ బూత్స్‌లో ఒక పోటపని చేస్తున్న అధికారి ఒకరు తాను పదిగంటలకే మెడటి బాక్సును నీలు చేసినట్టు చెప్పారు ఈ నియోజకవర్గంలోని ప్రతి బూతుకు పది పొడవైన బ్యాలెట్ పెట్టెలు కేటాయించారు.

నిడదవోలులో ముమ్మరంగా పోలింగ్

నిడదవోలు, ఫిబ్రవరి 18 — కొవ్వూరు అసెంబ్లీ నియోజక వర్గానికి నేడు పోలింగు జరిగింది. నిడదవోలులో పోలింగు చురుకు గాను ప్రశాంతం గాను జరిగింది.

మణిపూర్ శాసనసభ ఎన్నికల ఫలితాలు

శనివారం ఫలితాలలో 4 స్థానాలు కాంగ్రెసు కైవసం

ఇంఫాల్, ఫిబ్రవరి 18 — మణిపూర్ శాసనసభకు శ్రీ లాంగ్జా ఖాంబా (కాంగ్రెసు సిటింగ్) కీసాంఖాంగ్ నియోజక వర్గంనుంచి ఎన్నికైనారు. ఆయనకు 4446 ఓట్లు వచ్చాయి శ్రీ ఎల్. మానోచి (ఇండి) 4304 ఓట్లు వచ్చాయి. వీరుకాక మరొక ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఈ నియోజక వర్గంనుంచి పోటీచేశారు.

సాగోల్మాంగ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని 1588 ఓట్లు తేడాతో ఓడించి శ్రీ మెయిరాంగ్‌తమ్ ఇభోహల్ (కమ్యూనిస్టు) ఎన్నికయినారు. ఆయనకు 3816 ఓట్లు, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తెలంబిర్‌సింగ్‌కు 2268 ఓట్లు వచ్చాయి. వీరు కాక ఇంకా అయిదుగురు ఈ స్థానానికి పోటీ చేశారు.

మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయిరింగ్ సింగ్ ఖాంగా నియోజకవర్గంనుంచి 1642 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

సగోల్‌బంగ్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి సేంబ గంభీర్ నెగ్గారు,

ఇంతవరకు పది స్థానాలలో ఫలితాలు తెలియాయి. నిన్న నాల్గు స్థానాల ఫలితాలు ప్రకటించగా, నేడు అరింటి ఫలితాలు ప్రకటించారు.

ఒక స్థానంలో పోటీ జరగలేదు. ఇంతవరకు ఎన్నికలు 20 స్థానాలలో జరిగాయి. మిగిలిన తొమ్మిది స్థానాలలో 20,24,28 తేదీలలో జరుగుతాయి

నేడు ప్రకటించిన ఫలితాలలో నాలుగు కాంగ్రెసు, ఒకటి ఎస్.ఎస్.పి, ఒకటి మితవాద కమ్యూనిస్టులు గెలుపొందారు.

ఎన్నికల సంఘర్షణ నివారణకు పోలీసు లాఠీ చార్జి

బెంగుళూరు, ఫిబ్రవరి 18— కోలార్ జిల్లా మాలూర్ నియోజకవర్గంలోని మస్తి గ్రామంలో మొన్న సాయంత్రం ఎన్నికలలో పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు సభలు జరుపుకోవడానికి అనుమతి ఇవ్వగా వారి అనుయాయులు పరస్పరం ఘర్షణ పడడంతో పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠీ చార్జి జరిపి మూడు మార్లు గాలిలో కాల్పులు జరిపారు.

విష్ణు, హనుమాన్‌ల శిలావిగ్రహాలు

నెల్లూరుజిల్లా గ్రామంలో బయల్పడిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19— నెల్లూరు జిల్లా దాంపూర్ గ్రామంలో ఇటీవల ఇద్దరు కూలీలు త్రవ్వకం పనులు సాగిస్తుండగా మహావిష్ణువు, భక్తహనుమాన్ విగ్రహాలు బయల్పడినట్టు నేడు తెలియవచ్చింది.

ఈ నిధిని నెల్లూరు కలెక్టరు కార్యాలయంలో భద్రపరచడం జరిగింది.

(1 వ పేజీ తరువాయి)

60 మంది విద్యార్థులను నిర్బంధంగా విడుదల చేసినట్టు శ్రీ రెడ్డి చెప్పాడు.

నారాయణగుడా పోలీసుస్టేషన్‌లో విద్యార్థులుపట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించినట్టు శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

విద్యార్థి నాయకులు నేటి ఉదయం, నేటి సాయంత్రం కూడా హోటలు యజమానులతో చర్చలు జరిపారు.

రాజేషధకరంగా హోటల్‌లో రేట్లను అందరికి ముందు వున్నస్థాయికి తగ్గించాలని, ముఖ్యమంత్రి మధ్యవర్తిత్వం కోసం నిరీక్షించాలని తాను సూచించినట్టు శ్రీ రెడ్డి చెప్పారు. ఇందుకు హోటల్ యజమానులు అంగీకరించలేదని, దీనితో చర్చలు విఫలమైనవని శ్రీ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

హోటల్ యజమానులతో విద్యార్థులు చర్చలు జరుపుతున్న ఫలితంగా నేడు హోటల్స్‌ముందు పికెటింగ్ జరగలేదు.

ఇంతవరకు జరిగిన ఎన్నికలు

కేంద్ర హోం శాఖ అధికారి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19-గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఎన్నికలలో 1,30,000 పోలింగ్ కేంద్రాలలోను పన్నెండింటిలోనో, పదమూడింటిలోనో గందరగోళాలు జరిగినట్టు దృష్ట్యా మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగానే జరిగాయని చెప్పవచ్చునని హోం మంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెలిపారు.

శాంతి భద్రతల రక్షణకు చేసిన ఏర్పాట్లన్నీ సవ్యంగా పనిచేశాయని గందరగోళాలు జరిగిన ప్రదేశాలకు హుటాహుటిన వెళ్ళడంలో పోలీసులు విఫలమైన సంఘటన ఒక్కటీలేదని అయన చెప్పారు.

ఎన్నికలు జరిగినంతకాలమూ శాంతి, భద్రతలు రక్షింపబడగలవని తాను ఆశిస్తున్నట్టు అయన పేర్కొన్నారు.

1962 ఎన్నికల తర్వాత ఇప్పటికి 300 లక్షలమంది ఓటర్ల ఎక్కువైనారని, పోలింగ్ కేంద్రాల సంఖ్య కూడా హెచ్చిన దని. ఈ అంశాల దృష్ట్యా కొన్ని కొన్ని కేంద్రాలలో జరిగిన సంఘటనలను వీక్షించాలని అయన అన్నారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయేపై జరిగిన దౌర్జన్యంగురించి ప్రస్తావించి, శ్రీ లిమాయే నుంచి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులు మంచి ఆసక్తితో వున్నారని అయన చెప్పారు. కాని, ఈ సంఘటనపై 26వ తేదీన తానొక పూర్తి ప్రకటన చేయనున్నట్టు శ్రీ లిమాయే తెలియజేశారని అయన అన్నారు

ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు గ్రామాల ఓటింగ్ సమస్య

హోం మంత్రిత్వశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19- ఆంధ్ర-ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు గ్రామాలకు చెందిన ఆరు వందలకుపైగావున్న ఓటర్ల విషయంలో ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు వివాదపడుతున్న సమస్యను సరిహద్దునిర్ణాయకసంఘమే పరిష్కరించాలని హోంమంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

ఎన్నికల విషయంలో నిర్ణయం చేయడానికి ఇది సరిహద్దు వివాదం కాదని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఒక రాష్ట్రి సరిహద్దులో నియోజకవర్గం హద్దులను నిర్ణయిస్తూ, ఒక రాష్ట్రానికి ఏ సరిహద్దు గ్రామం చెందుతుంది అనేది నిర్ణయం చేయడం సరిహద్దు నిర్ణాయక సంఘానికి కష్టమని అ సంఘం సభ్యుడొకరు చెప్పారు.

సర్వసాధారణంగా అయా రాష్ట్రాలిచ్చిన గ్రామాల సంఖ్యను, పేరునుబట్టి నియోజకవర్గాల ఏర్పాటు జరుగుతూ వుంటుంది.

సరిహద్దులోని ఒకే గ్రామానికి రెండు రాష్ట్రాలలో రెండు పేర్లు వుండవచ్చునని అయన అన్నారు.

రాజస్థాన్‌లో

జైపూర్, ఫిబ్రవరి 19— జనరల్ ఎన్నికల రెండవ దఫా సందర్భంగా నిన్న రాజస్థాన్‌లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మొత్తం 67 నియోజకవర్గాలలో నిన్న పోలింగ్ జరిగింది.

ఉదయపూర్ నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో పోలింగ్ ప్రారంభం నుంచి అతి చురుకుగా సాగుతున్నట్టు వార్త లందాయి.

జైపూర్ సిటీకి ఏడు మైళ్ళ దూరంలో వున్న అంబర్‌లో పోలింగ్ ప్రారంభమైన మొదటి గంటలోనే విశేషంగా ఓటర్లు ఓటు చేసినట్టు తెలుస్తున్నది.

చారిత్రాత్మకమైన కోటకు సమీపంలో వున్న పాత తహసీల్ వద్దవున్న పోలింగ్ కేంద్రాలకు నిన్నటికంటే అధిక సంఖ్యలో వచ్చారు.

కర్నూల్‌జిల్లా మేజిస్ట్రేట్ లారీలు, బాణసంచాల వేటతంగా ఆయుధ ధారణను వారంరోజులవరకు నిషేధిస్తూ ఫిబ్రవరి 18వ తేదీన ఉత్తరువును జారీ చేశారు.

ఓటు చేయడంలో వామహస్త ప్రాధాన్యం

దాయెబరెల్లి, ఫిబ్రవరి 18- ఎడమ చేతి చూపుడు వ్రేలులేని వ్యక్తి జనరల్ ఎన్నికలలో ఓటు చేయగలడా?

ఎటువంటిలేదు ఒక శ్రీ నిన్న తన ఓటు వెయడానికి వచ్చినప్పుడు ఒకగ్రామ లో ఈఇబబ్బందులెత్తింది.

దలాబు అసెంబ్లీ నియోజక వర్గంలో అయిహార్ అనే గ్రామంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆ శ్రీని ఓటు చేయడానికి అనుమతించలేదు. ఆ శ్రీ మాత్రం తాను ఓటువేసి తీరాలని పట్టుపట్టింది.

ఎడమచేతి చూపుడువ్రేలు మీద గుర్తుపెట్టడంద్వారా ఆ వ్యక్తి ఓటు చేయడానికి ఎన్నికల నిబంధనలు అనుమతించవు.

అయితే దీర్ఘ సంప్రతింపుల అనంతరం ఆ శ్రీ విజయం సాధించింది

ఆ శ్రీ బలిచేత చూపుడు వ్రేలు మీద, ఎడమ బుజంమీద గుర్తు పెట్టిన తర్వాత ఓటుచేసింది.

త్రిక్కు ప్రమాదంలో ఇరువురి మృతి

పదిమందికి గాయాలు

పరేశ్‌నాథ్, ఫిబ్రవరి 18— కైగంజ్ లోకసభ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లకై మెరుస్తున్న ఉద్యోగుల కారు ముగ్గుల్లూపూరికు 20మైళ్ళ దూరంలో ప్రమాదానికి గురికాలయి ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ మరణించారు మరొక పది మంది గాయపడ్డారు. రోడ్డుమైదాన్నే ఒక ఎనికిల్లను డ్రైవర్ కాపాడబోగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారు అస్పత్రిలో చేరుపబడ్డారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది.

పోస్టుద్వారా సిక్కిం భారతీయుల ఓటింగ్

గాంగ్‌టక్, ఫిబ్రవరి 19— సిక్కింలో నివసిస్తున్న భారత పౌరులు మొన్నటినుంచి పోస్టుద్వారా బ్యాలెట్ పత్రాలను తమ నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లకు పంపడం ప్రారంభించారు.

కోట్లగ్రామంలో ఎన్నికల కొట్లాట: ఆరుగురి అరెస్టు

కాకినాడ, ఫిబ్రవరి 18 — పామర్రు అసెంబ్లీనియోజక వర్గంనుంచి పోటీ చేసే ఒకఅభ్యర్థి అనుయాయులుప్రత్యర్థులనుయాయులను ఈనెల 16వతేదీ రాత్రి కొట్టారని, ఈ సంఘటన కోట్లగ్రామంలో జరిగిందని, పోలీసులు ఈ సందర్భంగా అరుగురిని అదుపులోకి తీసుకున్నారని తెలుస్తున్నది.

హైదరాబాద్ జిల్లాలో పోలింగ్ పరిసమాప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18—

నేటితో హైదరాబాద్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో నాల్గవ జనరల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ముగిసింది.

ఈ జిల్లాలోని మొత్తం 17 అసెంబ్లీ నియోజక వర్గాలలోని 12 నియోజకవర్గాలలో పాక్షికంగా రెండు లోకసభ నియోజకవర్గాలలో (హైద్రాబాద్ - సికింద్రాబాద్) తొలివిడతలోనే పోలింగ్ పూర్తి అయింది. చేవెళ్ళ వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలలో 70 శాతం వరకు ఓట్లు పోలయినాయని అంచనా.

తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంత్రి చెన్నారెడ్డిపై పోటీ పడడమే కాక శ్రీ వందేమాతరం రామచంద్రరావు హైదరాబాదునుంచి లోకసభకు పోటీచేశారు.

వికారాబాద్, చేవెళ్ళ, తాండూరు నియోజకవర్గాలలో కొన్ని పోలింగ్ బూత్‌లలో 50 శాతం ఓట్లు పోలయినవి. హైదరాబాద్‌లో ఓట్లు వేసిన వారిలో 80 యేండ్ల ముదుసలి శ్రీ, ఒక అంధ శ్రీ ఉన్నారు.

తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఏజెంట్లను పోలింగ్ బూత్‌లలో ప్రవేశింపకుండా నిరోధించారని శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఆరోపించారు.

నాగార్జునసాగర్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం

విజయపురి, ఫిబ్రవరి 19— నాగార్జునసాగర్ నాలుగవతరగతి ప్రభుత్వోద్యోగుల సంఘం సర్వసభ్యసమావేశం ఇటీవల హిల్ కాలనీ హైస్కూలు ఆవరణంలో జరిగినది. శ్రీయుతులు కె. వెంకటాద్రి, పి. రాములు, బి. జంగయ్య మొదలైనవారు ప్రసంగించారు. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ మండా సత్యలింగం. ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. హనుమంతు, శ్రీ పి. రాములు, ప్రధాన కార్యదర్శి: షేక్ అబ్దుల్ సత్తార్. సహాయ కార్యదర్శులు: శ్రీ శంకర్. శ్రీ కృష్ణమూర్తి, కోశాధికారి: శ్రీ పి. చంద్రారెడ్డి. ఆడిటు సెక్రటరీ: శ్రీ కె. సరసారెడ్డి. అర్గనైజరు: శ్రీ లాలీపీరు.

ఎన్నికల ఫలితాలను తెలుసుకొనడానికి టెలిఫోన్ సౌకర్య

మావోకు వ్యతిరేకంగా సరిహద్దు ప్రాంతాలలోని చైనీస్ సైనికుల తిరుగుబాటు

తైపే, ఫిబ్రవరి 19 —

హ్యూనాన్, సెకవాన్ రాష్ట్రాల సరిహద్దులో వున్న చైనీస్ సేనలు మావోకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించినట్టు తైవాన్ ఇంటెలిజన్స్ వర్గాలవారు నిన్న తెలిపారు.

హ్యూనాన్‌లోని ఇబాంగ్ జిల్లాలోను, చెన్ వాన్ లోనివాన్‌షియాన్ జిల్లాలోను ఈతిరుగుబాట్లు జరిగినట్టు ఈ వరాలవారు తెలిపారని తైవాన్ అధికార వార్తాసంస్థ తెలిపింది.

మావో అనుచరులను, ఆయన రక్షణ మంత్రి లిన్‌పియావో అనుచరులను పెక్కుమందిని ఈ సైనికులు అరెస్టు చేసినట్టు, కొందరిని ఉరితీసినట్టు కూడా ఈ వార్తవల్ల తెలుస్తున్నది.

రెడ్‌గార్డులచే పెద్దఎత్తున చిత్రవధ

మాస్కో, ఫిబ్రవరి 19—చైనాలో రెడ్‌గార్డులు పెద్దఎత్తున ప్రజలను చిత్రవధ చేస్తున్నట్టు ఒక చైనా విద్యార్థి వ్రాసిన లేఖ పస్కాళు దొరికింది.

ప్రతి రోజూ కొన్ని వందలమందిని రెడ్‌గార్డులు చంపుతున్నారని, ఆ శవాలను ట్రక్కులలో నింపి తీసుకుపోయి ఎక్కడో పారవేస్తున్నారని 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థి ఆ లేఖలో వ్రాసినట్టు రష్యన్ యువజన వార్తాపత్రిక పేర్కొన్నది.

అనేక కారణాలవల్ల ఆ లేఖ వ్రాసిన విద్యార్థి పేరు తాను బయటపెట్టబోవడం లేదని ఆ లేఖ ఎవ్వరు వ్రాయబడిందో కూడా వెల్లడించడం లేదని ఈ పత్రిక తెలిపింది.

రెడ్‌గార్డుల వౌర్జన్యకాండలనుంచి తప్పించుకొనడానికై తన తల్లిదండ్రులు ఆత్మహత్యకు నిర్ణయించుకొనడంతో ఆ విద్యార్థి ఎంతో మథనపడి ఈ లేఖ వ్రాశాడట.

చైనా విదేశాంగ విధానం మారబోదట

పీకింగ్, ఫిబ్రవరి 19 — చైనాలో ప్రజలందరు కొనసాగుతున్న సాంస్కృతిక విప్లవం వల్ల తమ విదేశాంగ విధానంలో పట్టి మార్పులు రాబోవని చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ చెప్పినట్టు సోవియట్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

టిబెట్‌కు సేలు

టోక్యో, ఫిబ్రవరి 19 — టిబెట్‌లోని మావో అనుకూలురకు అండగా వుండే నిమిత్తం పీకింగ్ అక్కడకు మూడు సైనిక విభాగాలను పంపినట్టు మాస్కో రేడియో నిన్న తెలిపింది.

టిబెట్‌లో మావో అనుకూలురు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటున్నారని కూడా ఈ రేడియో పేర్కొన్నది.

మావోకు వ్యతిరేకంగా వుండే శక్తులను అణచివేయడానికై టిబెట్‌కు మూడు సైనిక విభాగాలను పంపినట్టు లాసా నుంచి నిన్న వచ్చిన వార్తను అండియా రేడియోకూడా ప్రచారం చేసింది.

అంచెలవారీగా సాంస్కృతిక విప్లవం

టోక్యో, ఫిబ్రవరి 19— చైనాలో సాంస్కృతిక విప్లవాన్ని ఒక దశాబ్దంపాటు అంచెలంచెలుగా అమలుజరపడానికి మావో వర్గం నాయకులు నిర్ణయించినట్టు పుస్తకేంద్ర సాంస్కృతిక విప్లవ సంఘసభ్యుడు మావో ముఖ్య అనుచరుడు చి పెన్ యూ పేర్కొన్నాడు.

ఇటీవల అతను ఒక రెడ్‌గార్డుల సభలో ప్రసంగిస్తూ ఈ విషయం తెలిపాడు.

ఇన్నర్ మంగోలియాలో అధికారం

టోక్యో, ఫిబ్రవరి 19— మావో వ్యతిరేకులు ఇన్నర్ మంగోలియాపై పూర్తి అధికారాన్ని పశపరచుకొన్నారని మాస్కో రేడియో ప్రకటించింది.

చైనాలో ఆహారం అక్షరపనిల్చలు

హాంకాంగ్ ఫిబ్రవరి 19— కాంటన్‌లో పెక్కుమంది ఆహార పదార్థాలను హోచ్చుగా నిల్వచేస్తున్నారని రెడ్‌గార్డులకు తిండి దొరకకుండాచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని అక్కడ నుంచి వచ్చిన ప్రయాణీకులవల్ల తెలుస్తున్నది.

మావోకు అనుకూలంగా వున్న రెడ్‌గార్డులకు ఆహారం ఇవ్వవలదని కోరుతూ మావో వ్యతిరేకులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం సాగిస్తున్నారట.

ఈ ప్రచారంవల్ల తగిలే ఫలితం కనిపిస్తున్నట్టు కూడా మాస్కో రేడియో పేర్కొన్నది.

మావో ఆరోగ్యం

పారిస్, ఫిబ్రవరి 19— మావో పరిపూర్ణమైన ఆరోగ్యంతో వున్నాడని, చైనాలో సాంస్కృతిక విప్లవాన్ని అయన పూర్తిగా తన ఆధీనంలో వుంచుకున్నాడని పీకింగ్ నుంచి తిరిగి వచ్చిన ఒక రాజకీయవేత్త వ్యాఖ్యానించాడు.

మావోయిస్టుల నిరశనదీక్ష

టోక్యో, ఫిబ్రవరి 19— సైన్యం మావో అనుయాయులను అణచడంవల్ల నిరసనగా 50 మంది మావో "విప్లవ తిరుగుబాటు దారులు" ఇన్నర్ మంగోలియాలోని ఉలన్ హాట్ అనే చోట రెడ్ ఆర్మీ దళాధిపతి కార్యాలయంముందు "నిరశనదీక్ష"ను వహించారు.

పీకింగ్‌లోని వాల్‌పోస్టర్లలోని ఈ ఉదంతాన్ని అక్కడగల జపాన్ విలేకరులు తెలియజేశారు. అయితే ఈ"నిరాహారదీక్ష" ఎన్నాళ్ళు కొనసాగేదీ తెలియజేయలేదు.

వైర్కిన్ మావో వ్యతిరేకుల నుంచి "అధికారం హస్తగతం చేసుకొనే" కృషిని విప్లవ తిరుగుబాటు దారులకు అప్పగించాడు ఇన్నర్ మంగోలియాలోనే గాక చైనాలోని అనేక ఇతర రాష్ట్రాలలో కూడా మావోయిస్టులను ప్రత్యక్షంగా నిరాకరించారు.

బొంబాయిలో స్వల్పంగా భూకంపం

బొంబాయి, ఫిబ్రవరి 19—బొంబాయి నగరంలోను, పరిసర ప్రాంతాలలోనుమొన్న రాత్రి రెండు దఫాలు భూమి స్వల్పంగా కంపించింది

మొదట సరిగా రాత్రి 10.40 నిమిషాలకు, రెండవ సారి 12.21 నిమిషాలకు భూమి స్వల్పంగా కంపించినట్టు కొంతమంది పరిశోధనాలయం అధికారి ఒకరు తెలియజేశారు.

భూకంపనం వల్ల భయభ్రాంతులయిన పెక్కు మంది ప్రజలు వార్తా పత్రికలకు, వార్తా సంస్థలకు టెలిఫోన్ చేసి వివరాలను తెలుపవలసిందిగా కోరారు

భూకంపనం కొద్ది సెకన్ల కాలం మాత్రమే జరిగింది.

భూకంపాల వల్ల భవనాలకు గాని, మనుషులకు గాని ఎట్టి నష్టం వాటిల్ల లేదు.

వర్గీకృత ప్రకటన

పెండరు ప్రకటన

కైకలూరు గ్రామ పంచాయతీ

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కైకలూరు గ్రామ పంచాయతీకి యీ దిగువ వాటికి యీ క్రింద నంతకము చేసిన వారిచే 27-2-67 వ తేదీ సోమవారం 3-30 గంటల వరకు సీలు వేయబడిన పెండర్లు స్వీకరించబడును. అదే రోజు 4.00 గంటలకు వచ్చిన పెండర్లను హాజరు కాబడిన పెండరుదార్ల సమక్షమున తెరవబడును పెండరు వివరములు, యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. 1967-68 సంవత్సరం రెండు రబ్బిషు కార్టులను. ఒక టైటు సాయిలు కార్టును ఎంచుట. తగ్గువర్గసమస్థులు చేయుట. ధరావత్తు రు. 30/- (పర్చేసర్సు దానికి)
2. మార్కెటు సీరియాలో 3 వ పక్కా షెడ్డు నిర్మించుట. ఎస్టిమేటు రు. 3,500/- ధరావత్తు రు. 175/-
3. 6 వ బ్లాకులో కేదారి వెంకయ్యగారి రోడ్డునుండి అల్లూరి డాక్టరుగారి ఇంటి వరకు మట్టిరోడ్డు నిర్మించుట. ఎస్టిమేటు రు. 2,000/- ధరావత్తు రు 100/-

(సం) ఎస్. వీరాంజనేయులు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కాశ్మీర్‌లో ఎన్నికలు

అయూబ్‌ఖాన్ ఆరోపణ

కరాచీ, ఫిబ్రవరి 19—కాశ్మీర్‌లో ఎన్నికల సందర్భంలో ఇండియా కాశ్మీర్ ప్రజలపై బలప్రయోగం చేస్తున్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మొన్న ఆరోపించారు.

లాహోర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాశ్మీర్‌లో 23 మంది పైగా అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనట్టు తెలుస్తున్నదని, దీనినిబట్టి ప్రజలపై అన్ని రకాలుగాను ఒత్తిడులు వస్తున్నట్టు పరితమవుతున్నదని అన్నారు.

కాశ్మీర్ సమస్య

తాము స్వాతంత్ర్యాన్ని పొందినట్టుగానే ఇండియా "ఆక్రమణ" క్రిందగల కాశ్మీర్‌లోని ప్రజలు కూడా ఏదో ఒక నాడు స్వాతంత్ర్యాన్ని పొందగలరని తాను ఆశిస్తున్నట్టు అయూబ్ చెప్పారు

కూల్చివేయబడిన పాక్ విమానం

ఒకటిరెండు లేని పాకిస్తానీ పౌర విమానాన్ని కూల్చివేసినందుకు ఇండియా దాని పరిణామాలను అనుభవించక తప్పదని అయూబ్ అన్నారు.

ఈ విమానం కూల్చివేయబడినందుకు పరిహారాన్ని కోరడం పాకిస్తాన్ మానబోదన్నారు.

చైనా పద్ధతిలో ప్రచారానికి పాక్ అధ్యక్షుని ఆదేశం

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్‌కు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఒక లేఖ వ్రాస్తూ, అధికారోత్పత్తి, ఇస్లామిక్ సిద్ధాంతాలు, చుట్టుపక్కలనియంత్రణ ఆరోగ్య పరమైన వంటి అంశాలపై సరళమైన భాషలో పాటలను రూపొందించి ప్రచారం సాగించడానికి కృషి జరగాలన్నారు.

కాంగ్రెసు తరపున కేరళలో ముస్లిం మహిళల ప్రచారం

కాలికట్, ఫిబ్రవరి 19 — ఇక్కడి ముస్లిం మహిళలు ఏడు ప్రతిపక్షాల సమైక్య సంఘటనను వ్యతిరేకిస్తూ బహిరంగంగా ప్రచారం సాగిస్తున్నారు.

ముస్లిం మహిళలు మొన్న సభ జరిపి సమైక్య సంఘటనను ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా కాంగ్రెసు నాయకురాండ్రుకూడా ఈ సభలో ప్రసంగించారు.

కాంగ్రెసు తరపున మాజీ కమ్యూనిస్టు ప్రచారం

ఎ. పి. చంద్రన్ అనే మాజీ కమ్యూనిస్టు కార్యకర్త అల్వే అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం ప్రారంభించాడు.

ఈ నియోజకవర్గంలో ధనికుడైన ఒక ఇండిపెండెంటు అభ్యర్థిని సమైక్య సంఘటన బలపరచడంలో జాసీ నిర్ణయానికి వచ్చినట్టు అయన పేర్కొన్నాడు.

మీరట్ నగరంలోని ఒక పోలింగుస్టేషన్‌లో ఒక వృద్ధుడు సంప్రదాయసిద్ధమైన దుస్తులు ధరించివచ్చి వోటు చేస్తున్న దృశ్యం

కోటియా ప్రాంతం వోటర్లు

ఒరిస్సాతోపాటు 21 న పోలింగ్‌లో పాల్గొనగలరట

జువనేశ్వర్, ఫిబ్రవరి 19— ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో వున్న కోరాపుట్టి జిల్లాలోని కోటియా సంస్థానం గ్రామాలకు చెందిన 953 మంది వోటర్లు ఫిబ్రవరి 21 వ తేదీన ఇతర ఒరిస్సా వోటర్లతోపాటు పోలింగ్‌లో పాల్గొనగలరని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ మండలంలో దాదాపు 19 గ్రామాలున్నవని, అవి నందపురం అసెంబ్లీ నియోజక వర్గంలోనివని, అవి తమ పరిహద్దులోపలనే వున్నవని ఆంధ్రప్రదేశ్ వాదిస్తున్నదని అయన అన్నారు.

ఫిబ్రవరి 15 వ తేదీన జరిగిన పార్లమెంటు గాని, ఒరిస్సాకు చెందిన నందపురం అసెంబ్లీ, కోరాపుట్టిలోకసభ నియోజకవర్గాలు మినహాగా ఇతర నియోజక వర్గాలలో నైనా ఈ వివాద ప్రాంతం వోటర్లు వోటు చేయడాన్నిగాని ఒరిస్సా ప్రభుత్వం గుర్తించబోదని అయన పేర్కొన్నాడు.

ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వం, చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ల దృష్టికి తీసికుని వచ్చినట్టు అయన తెలిపారు.

మద్రాసు రాష్ట్రంలో 21న ఆఖరు పోలింగ్

మద్రాసు, ఫిబ్రవరి 19 — మద్రాసు రాష్ట్రంలో ఈ నెల 21 వ తేదీన ఆఖరు రోజు పోలింగ్ జరుగుతుంది.

ఆ రోజున 13 లోక సభ నియోజక వర్గాలలోను, 77 అసెంబ్లీ నియోజకవర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

భారత వాణిజ్య సంస్థ ఈ సంవత్సరం జనవరిలో 80,640 టన్నుల దాక్సులిట్‌ను ఎగుమతి చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

మొగల్రాజపురంలో ఉద్ధృత ప్రచారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 19— ఇక్కడ మొగల్రాజపురంలో కాంగ్రెసు అభ్యర్థి డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు తరఫున ఉధృత ప్రచారం జరుగుతున్నది.

కమ్యూనిస్టులకు కంచుకోట వంటిదనుకునే ఈ పేటలో ఆ పార్టీ చీలిక చరితంగా కొందరు మితవాద పార్టీ అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావును, మరికొందరు అతివాదులు తమ పార్టీ బలపరుస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ లోకా కోటేశ్వరరావును బలపరుస్తున్నారు. ఇక్కడ ఈ త్రయుల ప్రచారం కూడా నామమాత్రంగానే వున్నది. కాగా చురుకు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సుంకర కనకారావు ప్రస్తావనే అసలు లేదు.

ముఖ్యంగా హరిజనవాడ, రజకపేట, తదితర పేటలు వున్న ప్రాంతాలలో కాంగ్రెసు ప్రచారం అధికంగాసాగుతున్నది. స్థానిక యువకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి వారిని కలుసుకొని ఓట్లను అభ్యర్థించడమే కాక ప్రత్యేకంగా దూర తీరాలనిపించేటు కాంగ్రెసు కార్యాలయంవద్ద మైక్‌ను అమర్చి కాంగ్రెసు ఆశయాలను, డాక్టరు టి. వి. ఎస్ చలపతిరావును గెలిపించవలసిన అవసరాలను వివరిస్తున్నారు. వీరి ప్రచారం ఇతర చోటల కాంగ్రెసు కార్యకర్తలకు అదర్శప్రాయంగా వున్నది.

ఇక్కడ కాంగ్రెసు గెలుపుకు, డాక్టరు చలపతిరావుకు అత్యధిక మెజారిటీ ఓట్లను పోల్ చేయించడానికి శ్రీయుతులు పెద్దిరెడ్డి సుబ్బారావు, బాగల్లమూడి వెంకట్నేశ్వరరావు, వాగర్లమూడి నాగేశ్వరరావు, అట్లూరి పూర్ణచంద్రరావు, కొసరాజు సూర్యనారాయణ ప్రభృతులు తీవ్రమైన కృషి చేస్తున్నారు.

నిజాం బేగంల తీర్థయాత్ర

ముగ్గురు మేమ్ సాహెబాలు హాజ్‌కు పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 19— నైజాం నవాబు భార్యలలో ముగ్గురు హాజ్ యాత్ర చేస్తున్నారు. ముగ్గురు బేగంలు నిన్న హైదరాబాద్ నుంచి బొంబాయి వెళ్ళారు. అక్కడ నుంచి విమానంలో హాజ్ బయలుదేరారు.

ఈ బేగంలకు మార్గదర్శకులుగా నిజాం స్వంత సైన్యం కమాండర్ కర్నల్ అమీరుద్దీన్, కింగ్‌కోఠి ఉద్యోగి ఒకరు వెళుతున్నారు.

అసూర్యం పశ్యైన బేగం సాహెబాలు విమానయానం చేయడం ఇదే మొదటిసారి.

ఇంతకంటు పెద్ద బృందాన్నే హాజ్ పంపించ సంకల్పించారు నిజాం. కాని, విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల ఇది సాధ్యపడలేదు. తన భార్యల హాజ్ యాత్రకు కావలసిన విదేశీ మారక ద్రవ్యం కోసం ప్రధాన మంత్రి జాక్యాన్ని నైజాం సహాయం కోరవలసివచ్చింది.

నైజాం సహాయ జ్ఞాపకప్రత నార్మల్‌గా వచ్చినట్టు తెలుస్తున్నది.

షోలాపూరు సమీప గ్రామంలో ఎన్నికల సంఘర్షణ : ఏడుగురికి గాయాలు

షోలాపూర్, ఫిబ్రవరి 19— యాత్రా కేంద్రమైన పండరిపురం సమీపాన వున్న ఏకైక గ్రామంలో నిన్న సాయంత్రం ఖిన్నమైన ఎన్నికల ఫలితాలకు చెందిన ఇద్దరు యువకులు పరస్పరం కాల్పులు జరుపుకొనగా, ఏడుగురు గాయపడినట్టు తెలియవచ్చింది.

వారిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

గాయపడినవారిని ఇక్కడికి తీసుకొని వచ్చి ఆసుపత్రిలో చేర్చారు. వారిలోఇద్దరు స్త్రీలు. అయిదేళ్ళ బాలుడు వున్నారు.

హైదరాబాద్‌లో పరుని హత్యా స్మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 19 — నేడు ఏకాహం కావలసిన యువకుడు నిన్న రాత్రి మృతి నొందిన విషాద సంఘటన ఇక్కడ తెలియవచ్చింది.

రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న పెద్దన్నకళాశాల అధ్యాపకుడు శ్రీ రమేష్ నారాయణ సక్సేనా నిన్న రాత్రి హృదయ దళనం అగి మరణించారు. అతని వయస్సు ముప్పయి సంవత్సరాలు.

నేడు అయనకు వివాహం జరిగివుండేది

ఇండియాకు రష్యా కిరసనాయిలు

ఒప్పందంపై సంతకాలు

బొంబాయి, ఫిబ్రవరి 19—మొన్న ఇక్కడ సంతకాలు జరిగిన ఒప్పందం ప్రకారం రష్యా దాదాపు ఆరు లక్షల టన్నుల కిరసనాయిలును ఈ సంవత్సరం ఇండియాకు సరఫరా చేస్తుంది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన శ్రీ కమలజిత్ సింగ్, రష్యా వాణిజ్య ప్రతినిధి శ్రీ డి. డిబోర్కిన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ కొత్త ఒప్పందం వల్ల విదేశ మారకంలో దాదాపు పదకొండు కోట్ల రూపాయల పొదుపు జరుగుతుంది.

దక్షిణపాట్నా పోలింగ్ కేంద్రాలలో తిరిగి ఓటింగ్ సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— బీహార్‌లోని పాట్నా దక్షిణ అసెంబ్లీ నియోజక వర్గంలోని మూడు పోలింగ్ కేంద్రాలలో మొన్న వాయిదా పడిన పోలింగ్ రెక్కింపు ఎక్కడ అసెంబ్లీ నియోజక వర్గాలలోని ఓట్లు లెక్కింపు జరిగిన తర్వాతనే నిర్ణయం జరగగలదని తెలుస్తున్నది.

ఆ నియోజకవర్గంలో గెలిచే అభ్యర్థికి అతని తర్వాత హెచ్చు ఓట్లు వచ్చే అభ్యర్థి రంచె మూటువేల కంటె తక్కువ మెజారిటి వున్న ఎడలోనే తిరిగి పోలింగ్ అవసరం కాగలదని ఎలెక్షన్ కమిషన్ వర్గాలవారన్నారు.

శ్రీమతి మేరీజాన్ మృతి

కొట్టాయం, ఫిబ్రవరి 19—మద్రాసు గవర్నర్‌గా పని చేసిన స్వర్గీయ ఎ.జె. జాన్ భార్య శ్రీమతి మేరీజాన్ (కుట్టియమ్మ) స్వల్ప అనారోగ్యంతో బాధపడి ఇక్కడి వైద్య కళాశాల ఆసుపత్రిలోమొన్నుదయం మరణించారు. మరణకాలానికి ఆమె వయస్సు 67 సంవత్సరాలు.

వెట్టరన్ నడకవుపోర్డుమీద ఫిబ్రవరి 17వ తేదీ రాత్రి జరిగిన జీప్ ప్రమాదంలో ఒక బాటసారి వెంటనే మరణించినట్టు, మరి నలుగురు గాయపడినట్టు త్రిచూరు వార్త.

దక్షిణ వియత్నాంలో రెండు పట్టణాలపై వియత్‌కాంగ్ గెరిల్లాలదాడి-11 మందిపౌరులు మృతి

సైగాన్, ఫిబ్రవరి 19—

వియత్కాంగ్ గెరిల్లాలు నిన్న దక్షిణవియత్నాంలోని రెండు రాష్ట్రాల రాజధానులపై మోర్టార్ షెల్సు ప్రయోగించగా 11 మంది పౌరులు మరణించారు, మరి 37 మంది గాయపడ్డారు.

సైగాన్‌కు దక్షిణంగా 50మైళ్ళదూరంలో వున్న కియోన్‌హోలీ రాజధానిపై నిన్న మధ్యాహ్నం ఈ దాడి జరిగింది.

గాయపడినవారిలో అమెరికా వ్యవసాయ సహాయదారు కూడా వున్నట్టు తెలుస్తున్నది.

మూడు అమెరికన్ విమానాల కూల్చివేత

టోక్యో, ఫిబ్రవరి 19 — నిన్న ఉత్తర వియత్నాంపై మూడు అమెరికన్ విమానాలు కూల్చివేయ బడినవని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది

అమెరికన్ విమానాల గాలింపు చర్య

సైగాన్, ఫిబ్రవరి 19—కడచిన రెండు రోజులలోను దక్షిణ వియత్నాంపై అమెరికా బి-52 బాంబర్లు 15 సార్లు గాలింపు చర్యలు జరిపాయి.

ముఖ్యంగా కంబోడియా సరిహద్దులో వున్న ఉత్తర వియత్నాం దళాలకోసం ఈ గాలింపు జరిగింది.

161 మంది గెరిల్లాల వధ

నిన్న జరిగిన పోరాటంలో తాము 161 మంది గెరిల్లాలను వధించినట్టు దక్షిణ వియత్నామ్ సేనలు పేర్కొన్నవి. ఈ పోరాటం డ్యాంగ్‌గైలో జరిగింది.

జాన్సన్ విధానాలు: మిచిగాన్ గవర్నర్ వ్యతిరేకత

అంకోరేజ్, ఫిబ్రవరి 19 — మిచిగాన్ గవర్నర్ జార్జి రోమ్నే నిన్న వియత్నాంపట్ల జాన్సన్ విధానాలను తీవ్రంగా విమర్శించాడు.

ఈవిధానాలు గందరగోళంగా వున్నవని, ఒకదానితో మరొకటి సమన్వయం లేకుండా వున్నవని అయన అన్నాడు.

టి. ఎన్ కౌల్‌తో గుయెన్ హోవా భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— ఉత్తర వియత్నాం కాన్సుల్ జనరల్ గుయెన్‌హోవా నిన్న ఇక్కడి విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్ కౌల్‌ను కలుసుకున్నారు.

వియత్నాం సమస్యపై వారు పరస్పరం అభిప్రాయాలు తెలుసుకున్నట్టు అధికార వర్గాలవా రన్నారు.

వాషింగ్టన్, హానోయ్‌ల మధ్య చర్చలకు ఇప్పుడు అంత హెచ్చుగా అవకాశాలు కానరావడం లేదని న్యూఢిల్లీలో భావిస్తున్నారు.

హంగేరియా జర్నలిస్టు ప్రకటన

బుడాపెస్ట్, ఫిబ్రవరి 19— అమెరికా చేతరుగా ఉత్తర వియత్నాంపై బాంబులు దాడిని విరమిస్తే వియత్నాంపై సమస్యపై చర్చించ అవకాశాలు కలగవలసని హానోయ్ నాయకులు ఇటీవల తనతో చెప్పినట్టు హంగేరీ జర్నలిస్టు ఒకరు పేర్కొన్నారు.

పిరోజ్‌పూర్‌వద్ద కూల్చిన పాక్ విమానం

నష్టపరిహారం చెల్లించాలని పాకిస్తాన్ అభ్యర్థన

కరాచీ, ఫిబ్రవరి 19— ఈ నెల రెండవ తేదీన పిరోజ్‌పూర్ సమీపంలో భారత సైమాన దళంవారు కూల్చిన లేరిక రకం పాకిస్తాన్ విమానానికి నష్ట పరిహారాన్ని చెల్లించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని పాకిస్తాన్ కోరింది.

ఈ విమానం లాహోర్ స్టయింగ్ క్లబ్‌ది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ ద్వారా నష్టపరిహారాన్ని కోరడమైంది.

కాశ్మీర్‌లో ఎన్నికల ఏర్పాట్లు

అసంతృప్తికరంగా వున్నట్టు బక్షీ ఆరోపణ

శ్రీనగర్, ఫిబ్రవరి 19 — ఎన్నికల నిర్వహణకు జమ్ము, కాశ్మీర్‌లలో జరుగుతున్న ఏర్పాట్లు చాలా అసంతృప్తికరంగాను, అసమంజసంగాను వున్నవని ప్రతిపక్ష నాయకుడు బక్షీ ములాం మహమ్మద్ మొన్న ఆరోపించాడు.

పత్రికా ప్రతినిధులతో అయన ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రజలకు పెద్దఎత్తున మోసం జరుగనున్నదన్నారు

మొత్తం రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున నకిలీ బ్యాలెట్ పత్రాలు ముద్రించబడినవని. 1957, 1962 ల నాటి పాత బ్యాలెట్ పెట్టెలు ఉపయోగించబడుతున్నవని అయన అన్నారు.

కొన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన వాటికంటె హెచ్చు బ్యాలెట్ పెట్టెలు పంపబడినవనికూడా చెప్పారు.

తాను బాధ్యతా యుతంగానే ఈ ఆరోపణలు చేస్తున్నట్టు బక్షీ తెలిపారు.

ఒకప్రశ్నకు అయన సమాధానమిస్తూ ఈ అక్రమ చర్యలను గురించితాము ఎన్నికల కమిషన్‌కు, కేంద్రనాయకులకు తెలిపామన్నారు.

అయితే వారెవరూ వాటిని లక్ష్యపెట్టలేదన్నారు.

కాశ్మీర్‌లో ప్రతిష్ఠ పోటీలు

జమ్మూ ఫిబ్రవరి 19 — లోకసభకు, అసెంబ్లీ అనేకమంది కాంగ్రెసు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయినప్పటికీ జమ్ము కాశ్మీర్‌లో అనేక నియోజక వర్గాలలో ప్రతిష్ఠపోటీలు జరుగనున్నాయి.

లడక్‌ను మినహాయించి కాశ్మీర్‌అంతటా 1వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

కాశ్మీర్‌లోయలో హజ్రకదల్, ట్రాల్, హజ్రత్‌బల్ నియోజకవర్గాలలో ఇటువంటి ప్రతిష్ఠ పోటీలు జరుగనున్నాయి ఈమూడు నియోజకవర్గాలలో ప్లెబిసైట్ ఫ్రంట్ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

కాంగ్రెసు సభ్యత్వానికి జాతీయ మహాసభ కార్యకర్తల అభ్యర్థన

శ్రీనగర్, ఫిబ్రవరి 19—జాతీయ మహాసభ దేవ్వా తహసిన్‌కాశ కార్యకర్తలు కొంతమంది జాతీయ మహాసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి, కాంగ్రెసు సభ్యత్వం కోసం దరఖాస్తులు పెట్టుకొన్నారని కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తెలియచేసింది.

రాజీనామాలు ఇచ్చిన జాతీయ మహాసభ కార్యకర్తలు ఒక ప్రకటనచేస్తూ, జాతీయ మహాసభ క్రమేణా జాతీయ వ్యతిరేక శక్తుల చేతులలో ఒక ఉపకరణంగా తయారవుతున్నదని. ఈ కారణం చేతనే తాము కాంగ్రెసులో చేరడానికి నిశ్చయించుకొన్నామని తెలియజేశారు.

సుకర్నో సూచనకు సుహార్తో తిరస్కృతి

జకర్తా, ఫిబ్రవరి 19— తన భవిష్యత్తుపై ప్రెసిడెంట్ సుకర్నో చేసిన రాజీ ప్రతిపాదనను ఇండోనేసియా సైనిక నాయకుడు జనరల్ సుహార్తో, ఇతర ఉన్నత సైనికాధికారులు తిరస్కరించినట్టు మొన్న సైనిక వర్గాలు తెలియజేశాయి.

తన పదవిని త్యజించమంటూ అధ్యక్షవాసం చేయడంతనని ప్రెసిడెంట్ సుకర్నో సూచించినట్టు వార్త వెల్లడించింది.

ఇండోనేసియా పార్లమెంటు మార్చి ఆరవ తేదీన సమావేశమై ప్రెసిడెంట్ సుకర్నోను పదవీభ్రష్టుని చేయగలదని సైనికవర్గాలు సూచించాయి.

మధ్య కలకత్తాలోని ఒక ఇంటికప్పు మీద సంచరించిన చిలుకవల్ల ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

శ్రీ సర్వారాయ సుగర్స్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు
38, పైట్స్‌రోడ్, రాయపేట మద్రాసు-14

నోటీసు

పై కంపెనీ ఎదవ వార్షిక సర్వసభ్య సమావేశం 38, పైట్స్‌రోడ్, రాయపేట, మద్రాసు-14 నందు ఈ కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసులో 1967 మార్చి 13వ తేదీ శనివారంనాడు ఉదయం 10.45 గంటలకు జరుగునని ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుచున్నది. (1) డైరెక్టర్స్ రిపోర్టును, ఆడిట్ చేయబడిన బ్యాలన్స్ షీటును, 1966 సెప్టెంబర్ 30వ తేదీతో అంతమయిన సంవత్సరపు ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంటును, ఆడిటర్స్ రిపోర్టును స్వీకరించి, పరిశీలించి ఆమోదించుటకు, (2) డివిడెండ్లు ప్రకటించుటకు. (3) రొటేషన్ ద్వారాకాని, ఇతరత్రాకాని రిటైర్ అవుతున్నవారి స్థానే డైరెక్టర్లను ఎన్నుకొనుటకు, (4) ప్రస్తుత సంవత్సరానికి ఆడిటర్స్‌ను నియమించుటకు వారికి ప్రతిఫలమును నిర్ణయించుటకు, (5) అర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రస్తుత 119 వ అర్టికల్‌ను సవరించే నిమిత్తం ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించుటకు. (6) కంపెనీ యొక్క ప్రస్తుత మానేజింగ్ ఏజెంటు అయిన ది సర్వారాయ ఏజెన్సీస్ లిమిటెడ్ వారిని 16-10-1967 నుంచి మరో ఐదేళ్ళపాటు తిరిగి నియమించే నిమిత్తం ఒక సాధారణ తీర్మానాన్ని ఆమోదించుటకు. (7) మానేజింగ్ ఏజెంట్స్ అసోసియేట్‌ల పద్దతుంచి చెరుకుగడను కొనుగోలుచేసే నిమిత్తం కంపెనీల చట్టం (1956) లోని 360 సెక్షన్ క్రింద ఒక ప్రత్యేక తీర్మానాన్ని చేయుటకు. (8) కంపెనీ సభ్యులకు పంపిన నోటీసులో చదవబడిన ప్రకారం మానేజింగ్ ఏజెంట్‌ల అసోసియేట్ ల పద్దతుంచి అడ్డుకు రెండు గోదాములను తీసుకొనేందుకు కంపెనీల చట్టం, 1956 లోని 360వ సెక్షన్ క్రింద ఒక ప్రత్యేకతీర్మానాన్ని చేయుటకు, (9)పైనుంచి (8)బిట్‌మీలకు సంబంధించి కంపెనీల చట్టం 1956 లోని 173వ సెక్షన్ అనుసారం చేయబడిన ఎక్స్‌పనేటరీ స్టేట్‌మెంటును కంపెనీల చట్టం, 1956 లోని సెక్షన్ 302 (3) ప్రకారం కంపెన

కొవ్వూరులో 90 శాతం పోలింగ్

18 వ తేదీన బొబ్బిలి, విజయనగరం, వరంగల్లు, సూళ్ళూరుపేటలలో కూడా ప్రశాంతంగా ఓటింగ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విజయవాడ, ఫిబ్రవరి 19—

నిన్న కొవ్వూరులో నూటికి 90 వంతుల మేరకు ఓట్లు పోల్ అయినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రం మొత్తంలో నిన్న రెండవ ఘట్టం పోలింగ్ ప్రశాంతంగా సాగిపోయింది

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంలో కూడా పోలింగ్ ముమ్మరంగా జరిగింది.

వేమూరు

వేమూరు, దుగ్గిరాల అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది నూటికి 80 వంతుల వరకు ఓట్లు పడినట్టు అంచనా వేస్తున్నారు.

రేపల్లె

నిన్న రేపల్లె, కూచిపూడి నియోజక వర్గాలలో కూడా శాంతియుతంగా పోలింగ్ కార్యక్రమం జరిగింది. నూటికి 60 వంతులపైగా ఓట్లు పోల్ అయినవి.

వెంకటగిరి

వెంకటగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో పోలింగ్ జరిగింది. నూటికి 50 వంతుల చొప్పున ఓట్లు పోల్ అయినట్టు తెలియవచ్చింది.

బొబ్బిలి

బొబ్బిలి నియోజకవర్గంలో నిన్న ముమ్మరంగా పోలింగ్ సాగింది.

నూటికి 75 వంతుల మేరకు ఓట్లు పోల్ అయినట్ట అనధికార అంచనాలు తేలుపుతున్నవి.

మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో నూటికి 60 వంతులుపైగా పోలింగ్ అయినట్టు తెలుస్తున్నది.

సూళ్ళూరుపేట

సూళ్ళూరుపేట నియోజకవర్గంలో నిన్న ప్రశాంతంగా పోలింగ్ జరిగింది.

విజయనగరం

విజయనగరంలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నూటికి 75 వంతులమంది తమ ఓట్లను పోల్ చేసినట్టు తెలుస్తున్నది.

స్త్రీలు అధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇక్కడ గ్రామీణ ప్రాంతాలలో కూడా పోలింగ్ ముమ్మరంగా సాగింది.

కొన్నిచోట్ల నూటికి 90 వంతుల వరకు పోల్ అయినట్టు తెలుస్తున్నది.

వరంగల్లు

వరంగల్లు పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోను జన్న పోలింగ్ శాంతియుతంగా జరిగింది.

చిన్నూరు, వర్ధన్నపేటలలో నూటికి 80 వంతులు పోల్ అయినట్టు తెలుస్తున్నది.

బలుసుపాలెం

రేపల్లె తాలూకా బలుసుపాలెం గ్రామంలో నిన్న ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం చాలా చురుకుగా జరిగినది.

116 సంవత్సరాల వయస్సుగల శ్రీ బైపాని గురవయ్య తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.

అవనిగడ్డ నిడుమోలు నియోజకవర్గాలలో పోలింగ్ వివరాలు

విజయవాడ, ఫిబ్రవరి 19— అవనిగడ్డ, నిడుమోలు అసెంబ్లీ నియోజకవర్గాలలో సగటున శాతం ఓట్లు పోల్ అయాయి.

నిడుమోలు నియోజకవర్గం మంగాపురంలో 889 ఓట్లకు 778, లక్ష్మీపురంలో 2,322 ఓట్లకు 1,750, ఘంటశాలలో 2,031 ఓట్లకు 1,555, మంటసాలపాలెంలో 1,667 ఓట్లకు 1,351, తాడేపల్లిలో 880 ఓట్లకు 750 (88 శాతం), మొవ్వలో 2,800 ఓట్లకు 200 ఓట్లు, కూచిపూడిలో 1,072 ఓట్లకు 736 ఓట్లు పోలయాయి.

కూచిపూడిలో స్త్రీలచే హెచ్చు పోలింగు

కూచిపూడిలో 361 మంది పురుషులు పోలు చేయగా, 375 మంది స్త్రీలు పోలుచేసి తమ అధిక్యతను నిలబెట్టుకొన్నారు.

అక్కడే అయిదుగురు అంధులు ఇతరుల సహాయంతో వచ్చి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

నిడుమోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కనుమూరి సోమేశ్వరరావు, అతివాద కమ్యూనిస్టు శ్రీ గుంటూరు బాపనయ్య, మితవాద కమ్యూనిస్టు శ్రీ కాదుమూరి వేదసుందరరావు మధ్య పోలింగు తీవ్రంగా జరిగింది.

ఒక పార్టీలోనే పార్లమెంటు ఓటు ఒకరికి, అసెంబ్లీ ఓటు ఒకరికి అని ప్రచారం జరిగినందువల్ల ఓటర్ల నిర్ణయం తెలియరావటంలేదు. కొద్ది మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి నెగ్గవచ్చునంటున్నారు.

అవనిగడ్డ నియోజకవర్గం

పల్లపల్లి, మోపిదేవి, పులిగడ్డ, కొడూరు, ఉల్లిపాలెం, గొల్లపాలెం, మందపాకల, లింగారెడ్డిపాలెం, జయపురం, విశ్వనాథపల్లి, సాలెపాలెం, పిట్టల లంక, అవనిగడ్డ, నాగాయలంక గ్రామాలలో పోలింగు ముమ్మరంగా జరిగింది. ఎనభై శాతం ఓట్లు పోలు అయ్యాయి, కోడూరు పిర్కాలో అతివాద కమ్యూనిస్టులకు, తక్కిన పిర్కాలలో కాంగ్రెసుకు మెజారిటీ రాగలదని అంటున్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలోను గంటకు పంద ఓట్లు చొప్పున పోలుచేయడం జరిగిందని, ఎన్నికలుచాలా ప్రశాంతంగా జరిగాయని అధికార్లు అన్నారు.

ముదుసలి ఓటర్లు, అంధులు అత్యధిక ఆసక్తితో ఓటింగ్ చేయడం, ఎన్నికలలో పాల్గొనడం అధికార్లకు ఆశ్చర్యం కలిగించింది.

అత్తిలి, ఆచంట అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగ్

ప్రశాంతంగా సమాప్తి : కాంగ్రెసు గెలిచే అవకాశాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 19— అత్తిలి (జనరల్) ఆచంట (రిజర్వుడు, షెడ్యూల్డు తరగతులు) అసెంబ్లీ నియోజకవర్గాలలో 15 వ తేదీన పోలింగ్ జరిగింది. ఈ రెండు నియోజకవర్గాలలోను కమ్యూనిస్టు పార్టీలోని ఉభయ వర్గాల ప్రతినిధులు ఒకరితో ఒకరు పోటీ చేశారు.

గత మూడు ఎన్నికలలోను ఆచంట నియోజకవర్గం నుంచి రెండు సార్లు మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి ఎన్నికైనారు. ఒకసారి కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికైనారు.

22 వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపులో ఒక అభ్యర్థి డిపాజిట్ కోల్పోవచ్చునని, కాంగ్రెసు అభ్యర్థి గెలవవచ్చని ఇక్కడి అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఈ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నవారు: శ్రీ డి. పెరుమాళ్ళు (కాంగ్రెసు) శ్రీ పి ఎస్. సుందరరావు (మితవాద కమ్యూనిస్టు) డి. ఎస్. రాజు (మార్క్సిస్టు - కమ్యూనిస్టు) పి. ఎస్. మూర్తి (ప్రజాపార్టీ)

అత్తిలి నియోజకవర్గంలో కూడా కాంగ్రెసు అభ్యర్థి గెలిచే అవకాశాలు వున్నాయి.

ఈ స్థానం నుంచి గత మూడు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి ఒకసారి, కమ్యూనిస్టు అభ్యర్థి రెండుసార్లు ఎన్నికైనారు.

ఈ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్నవారు: శ్రీ కె. వి. ఎన్. రాజు (కాంగ్రెసు) డి. ఎస్. రాజు (మార్క్సిస్టు కమ్యూనిస్టు) ఎస్. అప్పారావు (మితవాద కమ్యూనిస్టు) వి. కాకరాలయ్య (స్వతంత్ర) బి. వి. సుబ్బరాజు (ప్రజాపార్టీ) కె. ఎన్. మూర్తి (రివల్టీకన్ పార్టీ).

వినుకొండలో ప్రశాంతంగా పోలింగ్

కాంగ్రెసుకు విజయావకాశాలు

విజయవాడ, ఫిబ్రవరి 19— గుంటూరు జిల్లా వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 60 శాతం పైగా ఓట్లు పోలయ్యాయి. రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ పుల్లారెడ్డి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్టు చక్కని ఏర్పాట్లు చేశారు.

వినుకొండలో ఒక అంధుడు ఒక పోలింగ్ కేంద్రంలో తన ఓటుమీద ముద్ర వేయవలసిందిగా ఆఫీసరును కోరగా, ఏ గుర్తుకు వేయాలని అడిగారు. "అన్నం పెట్టే ఎడ్లకే ఓటు వేయమ"ని చెప్పారు.

ఈ నియోజకవర్గంలో స్త్రీలు ఎక్కువగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి జయప్రదకే తమ ఓట్లు వేసినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టు, అతివాదులు బలపరచే స్వతంత్రపార్టీ అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతున్నది.

కాంగ్రెసుకే ఎక్కువ ఓట్లు పోలయినట్టు తెలుస్తున్నది.

ఒక ముసలమ్మ ఓటువేసివచ్చిన తర్వాత ఎవరికి ఓటువేశారని అడుగగా "పండించే ఎడ్లకే"నని సమాధానం చెప్పింది.

పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మద్దిసురభయ్యంకు కూడా ఎక్కువగా ఓట్లు పడ్డాయని చెప్పుకొంటున్నారు. మొత్తంమీద కాంగ్రెసుకే విజయావకాశాలు కనబడుతున్నవి.

బందరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 19— బందరు నియోజకవర్గంలో పోలింగు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనది. ఉదయం మందకొడిగా పోలింగు ప్రారంభమయి మధ్యాహ్నం నుంచి పోలింగు చురుకుగా సాగింది. 1962 ఎన్నికలలో 50,972 ఓట్లు పోలయాయి, ఈ ఎన్నికలలో 68,792 ఓట్లు పోలుకావలసి వున్నది, 60 శాతం మాత్రమే పోలు అయ్యే సూచనలు కన్పించాయి.

బందరు శాసనసభా నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పెదసింగు లక్ష్మణరావు, ఇండిపెండెంటు అభ్యర్థిగా మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు, జనసంఘం అభ్యర్థిగా శ్రీ సి. వి. ఆచారి పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు, ఇండిపెండెంటు అభ్యర్థులమధ్య తీవ్రపోటీ జరిగినది.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిననాటి కన్నా పోలింగు సమయానికి కాంగ్రెసు తన బలాన్ని సంతరించుకున్నది. అందువల్ల పోటీ తీవ్రరూపం దాల్చినది. గత ఎన్నికల కంటె ఈసారి జనసంఘం కూడా బాగా బలపడినది.

ప్రతివార్డులోను కార్యకర్తలు ఓట్లు పోలు చేయడంలో పోటీలు పడ్డారు. వార్డులలో అధిక సంఖ్య కొన్నిలర్లు ఇండిపెండెంటు అభ్యర్థికి తోడ్పడ్డారు. మరి కొన్ని వార్డులలో కాంగ్రెసు అభ్యర్థికి మెజారిటీ ఎక్కువ సంఖ్యలో కాన వస్తున్నది. ఇరువర్గాలవారు తమకే విజయం చేకూరగలదని భావిస్తున్నారు.

చిన్నాపురం, కోన, సెలకుర్రు, గండుపాలెం, రుద్రవరం, బొర్రపోతుపాలెం, సుల్తానగరం, గొల్లపాలెం, పోలాటి తిప్ప గ్రామాలలో కాంగ్రెసుకు మెజారిటీ వస్తుందని, తపస్వీపూడి, మంగినపూడి, మేకవారిపాలెం, పోతేపల్లి, గోపవానిపాలెం, కరి అగ్రహారం మొదలయిన గ్రామాలలో ఇండిపెండెంటు అభ్యర్థికి మెజారిటీ వస్తుందని భావిస్తున్నారు.

పార్లమెంటు

బందరు పార్లమెంటు నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ యార్లగడ్డ అంకినీడుప్రసాద్, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ మోటూరి హనుమంతరావు, మితవాద కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ, ఇండిపెండెంటు అభ్యర్థులుగా శ్రీ లంక సత్యం, శ్రీ జాతా ధర్మారావు పోటీ చేస్తున్నారు.

పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థికి అధిక సంఖ్యలో మెజారిటీ వచ్చే అవకాశం వున్నది.

పార్వతీపురం నియోజకవర్గం పోలింగు వివరాలు

పార్వతీపురం, ఫిబ్రవరి 19— మొన్న పార్వతీపురం నియోజకవర్గంలోని గ్రామాలలో 80 నుంచి 90 శాతం వరకు ఓట్లు పోలయ్యాయి. ముద్ర వేసే ఓటింగు పద్ధతి కొత్తగా ఉండడం వలన ముసలివారు, అమాయకులు కొందరు ఈ కొత్త పద్ధతిలో ఓటును సరిగా వినియోగించుకొనలేక పోయారని చెబుతున్నారు. సుమారు 20 శాతం రద్దవుతాయని తెలుస్తున్నది.

భోగాపురం

విజయనగరం, ఫిబ్రవరి 19— మొన్న భోగాపురం నియోజకర్గంలో జరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొమ్మూరి కృష్ణప్పుడు దొరకు ఓట్లు చాలా హెచ్చుగా పడినప్పటికి, ఆయన విజయంతథ్యమని ఇక్కడకు చేరిన వార్తల వలన తెలుస్తున్నది.

నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం ఓటర్ల జాబితా

నంద్యాల, ఫిబ్రవరి 19— నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో 21 వ తేదీన పోలింగు జరుగుతుంది మొత్తం 5,15 644 మంది ఓటర్లు వున్నారు. 597 పోలింగు స్టేషన్లను ఏర్పాటు చేశారు.

ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి నంద్యాలలో 79,276 ఓటర్లు, 84 పోలింగ్ స్టేషనులు, కోయిలకుంట్లలో 76,027 ఓటర్లు, 81 పోలింగు స్టేషనులు, ఆళ్ళగడ్డలో 80,359 ఓటర్లు, 90 పోలింగు బూతులు. పాణ్యంలో 79,899 ఓటర్లు, 79 పోలింగు స్టేషనులు, నందికొట్కూరులో 84,214 ఓటర్లు, 100 బూతులు, గిద్దలూరులో 71,703 ఓటర్లు, 78 బూతులు, మార్కాపురంలో 73,666 ఓటర్లు 79 పోలింగు స్టేషనులు వున్నాయి.

పోలింగ్ బూత్‌లో ఓటరు ప్రవర్తన

ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆయనను వెళ్ళగొట్టిన సంఘటన

ఖమ్మం, ఫిబ్రవరి 19— మధిర నియోజకవర్గం ఎర్రపాలెంలోని ఒక పోలింగ్ బూత్ ప్రిసైడింగ్ ఆఫీసర్ బ్యాలెట్ పేరును లాగుకొని ఒక ఓటర్ను అవతలకు పంపివేశారు. ఈ ఓటరు తన బ్యాలెట్ పత్రంపై గుర్తు వేసిన తర్వాత ఒక ఎంక్లోజ్ ఏజెంటును అటెటు చేస్తున్నందుకు మిగతా డబ్బు ఇవ్వమని అడిగారు. అంతకుముందు ఓటు వేయడానికై ఆ ఎలెక్షన్ ఏజెంటు కొంత డబ్బు ఇచ్చినట్టున్నది.

ఈ బేరంపై ఇంకొక ఎలెక్షన్ ఏజెంటు అక్షేపణ తెల్పడంతో ప్రిసైడింగ్ ఆఫీసర్ బ్యాలెట్ పత్రాన్ని ఓటరునుంచి తీసుకొని ఆయన్ని వెళ్ళగొట్టారు.



పత్తిపాడు నియోజకవర్గంలో బొల్లాలగడ్డపల్లి కాంగ్రెసు, కమ్యూనిస్టుల చెందాలచెట్లు

విజయనగరంలో శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవం

విజయనగరం, ఫిబ్రవరి 19— కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 46వ జన్మదినోత్సవం మొన్న ఇక్కడ శ్రీ సంజీవయ్య జయంత్యుత్సవ సంఘంవారి ఆధ్వర్యాన జరిగినది. శ్రీ సంజీవయ్య చిత్రపటానికి పూజలు జరిపారు. దాలవారికంకు మిఠాయిలు పంచారు.

ఈ సందర్భంగా శ్రీ ఎ.ఎ.ఆర్. మూర్తి అధ్యక్షతన సభ జరిగినది. సభలో శ్రీయుతులు డి. ఎ. స్వామి, ఎం. నారాయణ, ఎన్. కొండలరావు ప్రభృతులు శ్రీ సంజీవయ్య జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను వివరించి, ఆయన వ్యక్తిత్వం, గుణగణాలను వివరిస్తూ, సంక్షేమ రాజ్యంలో కాంగ్రెసు అధ్యక్షునిగా దేశానికి ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు.

కర్నూలులో లోకసభస్థానానికి శ్రీ సంజీవయ్య ఎన్నిక లాగలరనే ఆకాంక్షను వెల్లడిస్తూ సభలో తీర్మానించారు.

వెంకటగిరిలో లారీ దగ్ధం

కాంగ్రెసు వ్యతిరేకుల దుశ్చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 19— నిన్న వెంకటగిరిలో కొందరిని తీసుకువస్తున్న కాంగ్రెసు వారి లారీని కాంగ్రెసు వ్యతిరేకులు కొందరు ముట్టడించి, దానిలో వున్నవారిని కిందికి దింపివేసి లారీని తగులపెట్టారు. లారీ పూర్తిగా ధ్వంసమైనది. అయితే ఎవరికీ గాయాలు తగలలేదు.

ఈలోగా పోలీసులు వచ్చి గుంపును చెదరగొట్టారు.

జమైక్య ప్రతిపక్ష సమాఖ్యకు చెందిన కొందరు కార్యకర్తలు ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి తేదూరు తోటల కేంద్రాలనుంచి కూలీలు రిక్షా వస్తుండగా దారిలో వారిని అడ్డగించి దౌర్జన్యానికి గురిచేసినట్టు ఉదకమండలం వార్త.

విద్యార్థులలో నటనా సామర్థ్యం

బాల్యదశ నుంచి పెంపొందాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 19— ప్రణాళికా కార్యక్రమాలు విజయవంతం చేయడానికై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపాలని ఇటీవల ఇచ్చిన పిలుపు ఫలితంగా ఇక్కడ ఏర్పాటయిన జిల్లా సంగీత, నాటక సదస్సుకు గుంటూరు జిల్లా విద్యాధికారి శ్రీ డి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. విద్యార్థులలో నటనాసామర్థ్యం బాల్యదశ నుంచి పెంపొందాలని ఆయన అన్నారు.

ఈ సంగీత నాటక సదస్సును శ్రీ వి. రామమోహనరావు ప్రారంభిస్తూ, విద్యార్థులలో ఇది ప్రదర్శనా సామర్థ్యాన్ని అభివృద్ధి పరుస్తుందని పేర్కొన్నారు. సదస్సు ప్రాముఖ్యతను గురించి జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్. గోపాలరావు వివరించారు.

బాపట్ల గవర్నమెంటు సెకండరీ పాఠశాల నాలికలు సమర్పించిన "భారత భేరి"నృత్యానికి ప్రథమ బహుమతి లభించింది.

ఉత్తమ నటకుడుగా శ్రీ ఎన్ ఎల్. వర మేశ్వరాచార్యులు, ఉత్తమ నటిగా పి. లలిత, ఉత్తమ నిర్వాహకుడుగా శ్రీ జె. సాంబిరెడ్డి ఎన్నికయ్యారు.

బహుమతి కార్యక్రమంలో ఎడ్లపాడు బూథరన్ మిషన్ ఉన్నత పాఠశాల జట్టు విన్నదిగా వచ్చారు.

శ్రీయుతులు వి. రామచంద్రరావు, డి.వి. దానియేల్ జడ్జీలుగా పని చేశారు.

కంచి కామకోటి పీఠాధిపతి

ఆళ్ళగడ్డ, ఫిబ్రవరి 19— కంచికామకోటి పీఠం ఎప్ అధిపతి శ్రీ శంకరాచార్య శిష్యవర్గంతో నడో దేవాలయాలపై నిర్మించిన చలన చిత్రాన్ని మంగళవారంనాడు తిలకించారు.

ఈ సినిమా ప్రదర్శనను ఏర్పాటుచేసిన కర్నూలు స్థానిక పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ ఎన్. సుబ్బారావు పత్రికలవారితో మాట్లాడుతూ, శ్రీ శంకరాచార్య ఈ చిత్రంపట్ల మంచి ఆసక్తిని ప్రదర్శించారని, దేవాలయాలకు, మఠానికి సంబంధించిన మరికొన్ని చిత్రాలను ఆయన చూడాలని కాంక్షించారని తెలిపారు.

ఫిల్మ్స్ డివిజన్ పంపిణీదారు, తంబాపూరు దేవాలయాలైన, గుజరాత్ కొండప్రాంతాలలోని దేవాలయాలపైన నిర్మించిన సినిమాలను శ్రీ శంకరాచార్య చూశారు.

గత నెలలో సింహాచల దేవస్థానానికి రాబడి

విజయనగరం, ఫిబ్రవరి 19— శ్రీ శ్రీ సింహాచల వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం రాబడి గత నెలలో ఈ కింది విధంగా వున్నది: దేవస్థానం రాబడి: రు.18,771-56, రహదారి ద్వారా రు. 20,492-14 సర్వీసు స్టేషన్ వలన: రు. 10,160-90, మొత్తం: రు. 49,424-80.

భట్టిప్రోలులో దొంగతనం

గృహ యజమానిని బంధించిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఫిబ్రవరి 19— ఈ నెల 15 వ తేదీ రెల్లగాడు దూడున భట్టిప్రోలులో బొబ్బిశెట్టి రామమోహనరావు తన ఇంట్లో నిద్రపోయా అర్ధరాత్రి సుమారు 1-30 గంటలకు దొంగలు ఇంట్లోకి ప్రవేశించి, వెండి సామాన్లు, ఐదు శేవర్లు బంగారపు గొలుసు, బంగారం మొదలైనవాటిని దోచుకుని, మూట కట్టుకొని బయటకు వస్తుండగా రామమోహనరావు లోపలికి వస్తూ వాళ్ళను కనిపించారు. దొంగలు అతని మొహానికి తక్షణం ముసుగువేసి, కంఠానికి త్రాడుకట్టి, దొంగలు తలనికోటకు కట్టివేసి, దువ్వటి కప్పి నగలతో సహా పరారి అయారు.

రెండు గంటల సమయంలో అతని మూగ్గులిని, వాళ్ళో నిద్రిస్తున్న అతని బంధువులు వచ్చి ఆ పరిస్థితిలో వున్న అతనిని కనుగొన్నారు.

సుమారు రెండు వేల రూపాయల సొమ్ము దొంగలు అపహరించినట్టు తెలుస్తున్నది.

భట్టిప్రోలు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

గత రాత్రి

పత్తిపాడు	1
పార్వతీపురం	1
పెద్దాపురం	1
పోలవరం	1
ప్రకాశం	1
పుత్తూరు	1
పుదుచ్చేరి	1
పూనా	1
పూనాడి	1
పెరంబలూరు	1
పెరియకుళం	1
పెరియకోట	1
పెరియకోటి	1
పెరియకోటిపాలెం	1
పెరియకోటిపాలెం	1
పెరియకోటిపాలెం

ఢిల్లీ, కరాచీల మధ్య విమానం సర్వీసుల పునరుద్ధరణ

పాక్ ప్రతిపాదన గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 — ఢిల్లీ, కరాచీల మధ్య విమాన సర్వీసులు, వార్తా సౌకర్యాల పునరుద్ధరణకు శర్మలు జరపాలని పాకిస్తాన్ చేసిన ప్రతిపాదన గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు మొన్న తెలియజేశారు.

పాక్ ప్రతిపాదనకు ఏ విధంగా ప్రత్యుత్తర మివ్వాలో నిర్ణయించడానికి ప్రభుత్వానికి కొంత కాలం పట్టగలదని ఆయన తెలియజేశారు.

భారత ప్రభుత్వం తన ప్రత్యుత్తరాన్ని ఇస్లామాబాదులోని ఇండియా హైకమిషనర్ శ్రీ సేన్ ద్వారా వచ్చే రోజులలో అందజేయగలదని ఆయన చెప్పారు.

రెండు రోజుల క్రితమే ఇండియాకు వచ్చిన శ్రీ సేన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లాతో పాక్ ప్రతిపాదన గురించి చర్చించారు.

పాకిస్తాన్ తన ప్రతిపాదనను ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషన్ శ్రీ హాఫీజ్ హుస్సేన్ ద్వారా 15 రోజుల క్రితమే శ్రీ దాగ్లాకు అందజేసింది.

కోడూరులో కాంగ్రెస్ అభ్యర్థి కారుపై దాడి

అవనిగడ్డ నియోజకవర్గంలో

విజయవాడ, ఫిబ్రవరి 19 — ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి కోడూరులో శ్రీ దేవినేని కృష్ణమూర్తి ఇంటి వద్ద వున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్‌కు చెందిన అంబాసిడర్ కారుపై ప్రత్యర్థులు రాళ్ళురువ్వి కర్రలతో కొట్టి పాడుచేసి పారిపోయారు.

వార్త అందిన వెంటనే జిల్లా పోలీస్ సూపరింటెండెంటు జిల్లాకలెక్టరు ఆస్థలానికి వచ్చి పరీక్షించారు.

పోలీసులు కేసు రిజిష్టరు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

రాష్ట్ర వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 19 — ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య కార్యాలయాన్ని "శంకర్ భవన్, ఎన్. ఎస్. ఎస్. బిల్డింగ్స్, బి-1-174, వతే మైదాన్ రోడ్"కు మార్చారు.

యార్క్ అర్బి బిషప్ డాక్టర్ డోనాల్డు కాగన్ ఫిబ్రవరి 18 వ తేదీన బొంబాయి నుంచి ఎర్నాకుళం వచ్చారు.

లక్షద్వీపులలో చురుకుగా పోలింగ్

కాలికట్, ఫిబ్రవరి 19 — లక్షద్వీపులలో నిన్న ఉదయం సుమనోజ్ఞమైన వాతావరణంలో పోలింగ్ ప్రారంభమైనట్టు ఇక్కడ సెక్రటేరియెట్‌కు వైర్‌లెస్ ద్వారా అందిన సమాచారం తెల్పుతున్నది.

ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం.

పది దీవులలో ఒక లోకసభ నియోజకవర్గం ఏర్పాటైంది. ఇది రిజర్వుడు సీటు. మొత్తం వోటర్లు 14567 మంది. అయిదుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

పెద్దచోట్ల పోలింగ్ చాలచురుకుగా కొనసాగుతున్నది. అమినిదీవివంటికొన్ని ప్రదేశాలలో వోటర్లు నేటి ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకువచ్చి బారులుతీర్చి వున్నారు.

మినికాయ్ అను దీవి ఈ నియోజకవర్గం దక్షిణ భాగానకలదు. అక్కడ మొత్తం మూడువేలమంది వోటర్లు వున్నారు. వారిలో సుమారు 25 శాతం మంది ఉదయం 9 గంటలకే వోటు చేశారు.

అంద్రాత్ అనుమరొకదీవిలో మొత్తం 2262 మంది వోటర్లు వున్నారు. వారిలో 312 మంది స్త్రీలోసహా 800 మంది ఉదయం 9-30 గంటలకల్లా వోటు చేశారు.

పార్టీలు మారిన ప్రబుద్ధుడు

జమ్మూ ఫిబ్రవరి 19 — ఇక్కడ ఒక కాంగ్రెసు అభ్యర్థి కడచిన మూడు జనరల్ ఎన్నికలలో ఒక్కొక్కసారి ఒక్కొక్క ఎన్నికల చిహ్నంతో పోటీ చేశాడు. 1957 జనరల్ ఎన్నికలలో ఆయన జాతీయ మహాసభ తరపున నాగలి చిహ్నంతోను, 1962 ఎన్నికలలో డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సు తరపున చెట్టు గుర్తుతోను పోటీ చేశాడు. ఈ సారి కాంగ్రెసు అభ్యర్థిగా కాడి జోడెద్దుల గుర్తుతో పోటీ చేశాడు.

కాంగ్రెస్ అనుయాయులపై రాళ్ళ వర్షం

కొల్హాపూర్, ఫిబ్రవరి 19 — ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోగల సిరోల్ సమీప గ్రామంలో కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ పాల్గొన్న ఎన్నికల సభకు ప్రక్కలలో కాంగ్రెసు అభిమానులను తీసుకువస్తుండగా గతరాత్రి కొందరు రాళ్ళు రువ్వడంతో పలువురు గాయపడినారు.

జయసింగ్‌పూర్‌లో కొందరు ఒక ప్రతిపక్ష అభ్యర్థిని బలపరచేవారి దుకాణాలపై రాళ్లు రువ్వి ఇద్దర్ని గాయపరచారు.



నరసరావుపేటలోని ఒక పోలింగ్ కేంద్రంలో ఓటువేసి బయటకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఓటర్లలో అపూర్వోత్సాహం

మద్రాసు, ఫిబ్రవరి 19 — కోయంబత్తూరుజిల్లా మెట్టుపాలయం అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో నిన్న ఉదయం పోలింగ్ ప్రారంభమైన రెండు గంటలలో మొత్తం ఓటర్లలో 20శాతం మంది ఓటు చేసినట్టు తెలియవచ్చింది.

* * *

కోయంబత్తూరు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో ఓటర్లు పోలింగ్ జరుపుకు చేసుకొనడానికి వీలుగా, మధ్యపల నెక్కించి తమ నదిని దాటిందవలసి వచ్చింది. ఎందుకంటే ఆ ప్రాంతాలకు ఇతర విధమైన రవాణా సౌకర్యాలు లేవు.

* * *

వలపరై నియోజకవర్గంలో ఓటర్లు పోలింగ్ ప్రారంభం కావడానికి రెండు గంటల ముందుగానే పోలింగ్ కేంద్రానికి అధిక సంఖ్యలో చర్చి క్యూలుగా నిలబడినారు. విపరీతంగా చలిగాలి వీస్తున్నప్పటికి ఓటర్లు లెక్కచేయక పోలింగ్ కేంద్రాలకు వచ్చారు.

* * *

వలపరై పట్టణం, సరుకులై నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలకు ఓటు చేయడానికి పురుషులకన్నా స్త్రీ ఓటర్లు ఎక్కువగా వచ్చారు.

* * *

మధురై జిల్లాలో క్రమువు యాత్రాస్థలమైన పళని పట్టణంలో వెయ్యిమంది ఓటర్లు తాము ఓటు చేయడానికి ముందుగా మజ్జిగ సదిలో స్నానాలు చేశారు.

* * *

దక్షిణ ఆర్కాటుజిల్లాలో చిదంబరం పంటపు ముఖ్య వ్యాపార స్థలమైన వృద్ధాచలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు ఎడ్లబండ్ల, సైకిళ్ళు తీసుకొని వెళుతున్నారు. కొందరు బండిబట్టలు శ్రమకోర్చి చాలా దూరం నడచి పోలింగ్ కేంద్రాలకు వచ్చారు.

పిల్లల తల్లులు తమ పిల్లలను వెంటనిడుకొని తెల్లవారుజామునే వెళుతున్నట్టుగా ఓటు చేయడానికి మిక్కిలి ఉత్సాహంతో బయలు దేరారు.

* * *

లక్షద్వీపులలో ఓటర్లు పోలింగ్ ప్రారంభించడానికి మూడు గంటల ముందుగానే పోలింగ్ కేంద్రం వద్దకు అధిక సంఖ్యలో వచ్చి క్యూలుగా నిలబడినారు. ఓటు చేయడానికి ఇచ్చిపంకన్నా స్త్రీలే అధిక సంఖ్యలో వచ్చారు.

* * *

మినికాయ్ దీవులలో వేడుగురు అంధ స్త్రీలు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు చేశారు.

* * *

అహ్మదాబాద్, ఫిబ్రవరి 19 — జామ్‌నగర్ సమీపంలోని దువావ్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంవద్దకు ఓటు చేయడానికి ఒక శతవృద్ధుడు వచ్చి, క్యూలో ఓపికగా నిలబడి ఓటు చేశాడు.

కేంద్ర వాణిజ్యపు శ్రీ శ్రీ పడుదాయియా జామ్‌నగర్ నుంచి లోకసభకు పోటీచేస్తున్నారు.

* * *

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వి. శివనాథప్రసాద్ పోటీ చేసిన అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పెద్ద గ్రామీణ ప్రాంతాలలో చాలామంది వయోవృద్ధులు, పుట్టుగుడ్డులు ఇతరుల సహాయంలో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.

క్రీడాభిరామం

హాకీ ఛాంపియన్‌షిప్ సెంట్రల్ కమాండ్ కైవసం

మద్రాసు, ఫిబ్రవరి 19 — వెస్టర్న్ కమాండ్‌ను ఓడించి ఇంటర్ సర్వీసెస్ హాకీ ఛాంపియన్‌షిప్‌ను సెంట్రల్ కమాండ్ నిలబెట్టుకొంది.

ఇక్కడ నిన్న జరిగిన ఆఖరు మ్యాచ్‌లో విజయం తెచ్చిపెట్టిన గోలును రైట్-బాడ్ గణేశ్ కొట్టాడు.

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్

రెండు మ్యాచ్‌లు డ్రా

బొంబాయి, ఫిబ్రవరి 19 — బొంబాయిలో జరుగుతున్న రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నిన్న జరిగిన రెండు మ్యాచ్‌లు డ్రా అయినవి.

బెంగుళూరు, సి. ఐ ఎల్. జట్టు, హైదరాబాద్ పెలికాన్స్ మధ్య జరిగిన ఆట, జలంధర్ రీసర్చ్ క్లబ్, బెంగుళూరు ఎల్. ఆర్. డి. ఇ. జట్టులమధ్య జరిగిన మ్యాచ్‌లు డ్రా అయినవి.

పాకిస్తాన్‌లో క్రికెట్

కరాచీ, ఫిబ్రవరి 19 — ఇక్కడ జరుగుతున్న క్రికెట్ టెస్టులో ఎం.సి.సి. జట్టువారు తమ మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 148 పరుగులు చేశారు. పాకిస్తాన్ జట్టువారు మొదటి ఇన్నింగ్స్‌లో 220 పరుగులు చేసి అంతా ఔటయ్యారు.

ఎ. ఆర్ మిశ్రా స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్

ఎ. ఆర్. మిశ్రా స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో కాన్పూరు ఐ. ఎ. ఎఫ్ చకేరి జట్టువారిని కంటోన్మెంట్ హీరోస్ జట్టువారు ఓడించారు.

కంటోన్మెంట్ హీరోస్ జట్టులోనివారు: అజ్ ఆర్షీ, సి. జె హర, రాకుమార్, కైలాస్ కుమార్, మున్నాఖాన్, నజ్జంత్ సింగ్, దూబే రామ్‌నారాయణ్, ముఖర్జీ, చిన్నయ్య, అమర్ దేవ్‌సింగ్.

ఐ.ఎ.ఎఫ్ చకేరిజట్టులోనివారు: నాయర్, పిషీ, గుర్దయాళ్‌సింగ్, సి.ఎస్ జోషల్, సల్‌పాల్, బాలకృష్ణ, సయ్యద్ అల్వి, మేవాలాల్, ఛాళో, స్వామి, రామేశ్వర్.

జీపు చెట్టుకు గుద్దుకొని ఒకనిమృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు

బరేలీ, ఫిబ్రవరి 19 — నైనిటాల్ రోడ్డుపై గత సాయంత్రం జల విద్యుచ్ఛక్తి పంపకం కేంద్రం సమీపంలో ఒక చెట్టుకు ఒక జీపు గుద్దుకొని ఒకరు చని పోయారు. ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

షేర్‌గా విధాన సభ నియోజకవర్గం ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి పక్షాన ప్రచారం జరిపి కొందరు అయన అనుయాయులు ఈ జీపులో వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. జీపు పూర్తిగా చెడిపోయింది. డ్రైవరు మరికొందరు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అరెస్టు

బొంబాయి సంస్థను మోసం చేశాడన్న ఆరోపణపై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19-బొంబాయి ప్రెసిడెన్సీ మాజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులను పురస్కరించుకొని చాందినీ చౌక్ నుంచి లోకసభకు పోటీచేస్తున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ కున్వార్ గురుదయాళ్ సింగ్ చౌహాన్‌ను పోలీసులు మొన్న రాత్రి అరెస్టు చేశారు.

శ్రీ చౌహాన్‌ను అనంతరం ఆమీనుమీద విడిచిపెట్టారు.

బొంబాయిలో ఒక సంస్థకు రు. 57,000 మేరకు మోసం చేశాడని శ్రీ చౌహాన్‌పై ఆరోపణ చేయబడింది.

మద్రాసులో ఓట్లు లెక్కింపు

నిర్ణీత ప్రకారం జరగగలదని ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 19 — మద్రాసులో 21వ తేదీన ఓట్ల లెక్కింపు జరగవని, ఓట్ల లెక్కింపు నిమిత్తం ఇదివరకు నిర్ణయించిన తేదీలలో మార్పు చేయబడదని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ హెచ్. కె. పటేల్ నేడు చెప్పారు.

ఇదివరకు నిర్ణయించిన తేదీలలోనే అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో 22,23 తేదీలలోనే ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

ఒరిస్సాలో ఎన్నికల పనికి సిద్ధంగా వున్న 300 పావురాలు

భువనేశ్వర్, ఫిబ్రవరి 19 — ఒరిస్సాలోని దుర్గమమైన అరణ్యప్రాంతాలలో ఏర్పాటైన పోలింగ్ కేంద్రాలకు త్వరితగతిని సందేశాలను పంపడానికి సుశిక్షితమైన 300 పావురాలను ఉపయోగించనున్నట్టు ఇక్కడి అధికార వర్గాలు తెలియ జేశాయి.

ఫిబ్రవరి 21 వ తేదీన రాష్ట్రంలో ఎన్నికలు ప్రారంభమైనప్పుడు పోలీసుశాఖకు చెందిన ఈ పావురాల తోడ్పాటును పొందనున్నట్టు వారు ప్రకటించారు.

ఎన్నికల కర్తవ్యాన్ని నిర్వహించనున్న ఈ పక్షులను గిరిజనులు వధించకుండా చూడాలని అటవీ శాఖను ఎలక్షన్ అధికారులు కోరారు.

మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక్కొక్కదానిలో ఒక్కొక్కటి చొప్పున వైర్‌లెస్ సెట్లు కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల వార్తలను పంపడానికి ఇవే ప్రధాన సాధనాలు కాగలవు.

అమెరికా గోధుమ మద్రాసుకు రాక

శ్రీ భక్తవత్సలంచే స్వీకారం

మద్రాసు, ఫిబ్రవరి 19 — అత్యవసర సహాయం క్రింద ప్రెసిడెంట్ జాన్సన్ అను మంజూరుచేసిన గోధుమ మన్‌హాటన్ నౌకలో మద్రాసు రేవుకు చేరుకుంది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఈ గోధుమను స్వీకరించారు.

అమెరికా, ఇండియాల మధ్య ఈ కానుక వల్ల మరింత పెరిగిన సుహృద్భావం వల్ల కాలం కొనసాగి ఉభయదేశాల మధ్య శాశ్వతమైన ప్రగాఢ స్నేహం ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

దక్షిణ భారతదేశంలో అమెరికా కాన్సల్ జనరల్ శ్రీ ఆల్ఫర్డ్ ఫ్రాంక్లిన్ లాంఛనంగా ఒక బస్తా గోధుమను శ్రీ భక్తవత్సలంకు అందజేశారు.

యుగోస్లావియాకు ఇండియా కుట్టు మిషన్‌లు

20 వేల ఎగుమతికి కాంట్రాక్టు

కలకత్తా, ఫిబ్రవరి 19 — యుగోస్లావియాకు 20 వేల కుట్టు మిషన్‌లను ఇండియా ఎగుమతి చేస్తుంది. ఈ విషయమై యుగోస్లావియాతో ఇండియా కాంట్రాక్టును కుదుర్చుకొంది.

కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ద్వారా ఈ కాంట్రాక్టు కుదిరింది. ఈ కాంట్రాక్టుపై ఉషా అంతర్జాతీయ ఎగుమతుల సంస్థ, యుగోస్లావియాకు చెందిన "స్లావానిక్ స్పార్టికాన్ సంస్థ సంతకాలు చేశాయి.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ఫిబ్రవరి 18వ తేదీన మాట్లాడుతూ, ఇక్షుపీడితులకు సహాయం చేయడానికి బ్రిటిష్ పాలనలో అమలులో వున్న నిబంధనలకంటె సవరించిన నియమావళి మరింత దోహదకారిగా వున్నదన్న అభిప్రాయాన్ని కల్గించి, పార్లమెంట్‌ను ప్రభుత్వం పెత్రోవను పట్టించిందని ఆరోపించినట్టి న్యూఢిల్లీ వార్త.

మహారాష్ట్రలోని "శివసేన" సంస్థ

కార్యకలాపాలపై శ్రీ ఎస్. కె పాటిల్ విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 19 — "మహారాష్ట్రులకే మహారాష్ట్రం" అను నినాదం కల సంస్థ "శివసేన" కార్యకలాపాలను రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిశితంగా విమర్శించి ఈ సంస్థతో తనకెట్టి సంబంధం లేదని ప్రకటించారు.

ప్రెస్‌గిల్డులో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, విశ్వమానవ భావంగల బొంబాయి నగరంలో ఇటువంటి సంస్థ వుండడం ఈ నగరానికే మచ్చ అని స్పష్టీకరించారు.

ఆర్థిక విషయాల మీద ఎన్నికల ప్రచారం సాగించడం బాగుంటుందని, అంతే కాని ప్రస్తుతం జరుగుతున్న వద్దతిలో ఎన్నికల ప్రచారం సాగడం చాలా ప్రమాదకరమని ఆయన విశదం చేశారు.

దేశంలో మరొక చోట నుంచి కాంగ్రెసు టికెట్టుపై పోటీచేసి వుంటే శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కమ్యూనిస్టు అని పిలిచేవారా ? అని అడగగా," శ్రీ మీనన్ ఇప్పటివరకు కమ్యూనిస్టు. ఇప్పుడూ కమ్యూనిస్టే. ఇదే నా అభిప్రాయం" అని శ్రీ పాటిల్ జవాబిచ్చారు.

బిజూపట్నాయక్ సభలో గలబా

ప్రతిపక్షాల అనుయాయులు రాళ్ళు రువ్వినట్టు వార్త

కటక్, ఫిబ్రవరి 19 — ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో వున్న రాజకనికలో ఎన్నికల ప్రచార సభలో శ్రీ బిజూపట్నాయక్ ప్రసంగిస్తూ వుండగా, ఆయనపై ప్రత్యర్థి పక్షం అనుయాయులు రాళ్ళు రువ్వారు.

ఒరిస్సాలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి శ్రీ పట్నాయక్ నేతృత్వం వహిస్తున్నారు.

ఈ సంఘటన జరిగిన తర్వాత కూడా శ్రీ పట్నాయక్ తమ ఎన్నికల ప్రచార పర్యటనను కొనసాగిస్తున్నారు.

పోలింగ్ బూత్‌కు వెడుతూ ప్రసవం

లక్నో, ఫిబ్రవరి 19 — లక్ష్మణ్‌పూరీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటువేయడానికి వెళ్ళిన ఒక మహిళ తన ఓటు చేయకుండానే తిరిగి వచ్చేసింది. దానికి కారణం పోలింగ్‌బూత్‌కు వెడుతుండగా మధ్యలోనే ప్రసవించింది.

పంజాబ్‌లో కాంగ్రెస్ విజయం

తథ్యమని పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

చండీగఢ్, ఫిబ్రవరి 19 — పంజాబ్ శాసనసభలో కాంగ్రెసుకు అత్యధిక మెజారిటీని సంపాదించగలదని, 13 లోకసభ నియోజకవర్గాలలో కనీసం లొమ్మిదైనా గెలవగలదని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు ధ్వాని బ్రైలసింగ్ తెలిపారు.

ప్రఖ్యాత ఔషధము

60 యేండ్లకు పైగా

జమ్మివారి లివర్‌క్యూర్

లిద్దల యొక్క లివర్ మరియు ప్లీహ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు:
బెంగుళూరు-2; కుంబకోణం;
తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-29

జమ్మివారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా" అమ్లహారిణి, మితవిరేచనకారి
"హూకో" కోరింతదగ్గు నివారిణి
"నూట్రైటోన్" ఆకలి పుట్టించు, జీర్ణశక్తి నిచ్చు టానిక్‌లను వాడండి.

అధిక పంట
అధిక రాబడి
అధిక పొదుపులు

Kirloskar

డీజెల్ ఎంజిన్లా

సహాయపడేది

కిర్లోస్కర్ ఇంజిన్లు, వంపు పెట్టు ఈ డీజెల్ ఎంజిన్లు బహు మన్నికగా, కొందర లేకుండా పనిచేస్తూ, పంటను, రాబడిని పెంచుకోవడానికి తోడ్పడతాయని పేరు గన్నవి. ఇంతే శక్తిగల ఇతర ఇంజిన్ల కంటే కిర్లోస్కర్ ఇంజిన్లలో తక్కువ మానె వాడబడడం వలన, మానె కయ్యే ఖర్చులో తేడాకు రూ. 2 వరకు ఖర్చు తగ్గుతుంది. అంతేకాక, కిర్లోస్కర్ డీజిల్లు దేశమంతటా ఉండడం వలన, విక్రయానంతరం సమర్థమైన సేవ, విభాగములు, సులభంగా దొరుకుతాయి.

రకం 1 3 హెచ్‌పి ఇంజిన్

రకం 1 5 హెచ్‌పి ఇంజిన్ 1 ఎం 10 హెచ్‌పి ఇంజిన్

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్గిన్ స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)

KO: 1643 TEL

TOM & BAY

అమోదిత డిస్ట్రిబ్యూటర్లు: గుంటి అండ్ కం. ప్రై. లి., 128 మహాత్మా గాంధి రోడ్, సికిందరాబాద్, హైదరాబాద్-3.

అమోదిత వ్యాపారులు: (1) తెలంగాణా ట్రేడర్స్, జయప్రకాశ్ నారాయణ్ రోడ్, వరంగల్-2. (2) నలుమాచు కొండయ్య అండ్ కం., ఉస్మాన్‌గంజ్, కరీంనగర్ (3) శ్రీనివాస్ ఇంజనీరింగ్ కం., తోగిపేట, అంబోర్ తా., మెదక్ జిల్లా. (4) కిర్లోస్కర్ బ్రదర్స్ లి., రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ హైదరాబాద్-3. (5) నాగార్జున ట్రేడర్స్, సుభాస్ రోడ్, సల్లాంత.

అమోదిత డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లి., రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్, హైదరాబాద్-3.

అమోదిత వ్యాపారులు: (1) శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కం., దాబాగార్డెన్స్, విజయనగరం, మెయిన్ రోడ్, రాజమండ్రి. మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ, మునిసిపల్ బిల్డింగ్స్, కర్నూల్ (2) శ్రీ దత్తాత్రేయ ఇంజనీరింగ్ కం., మెయిన్ రోడ్, కాకినాడ. (3) వీరభద్ర బరన్ ఫౌండ్రి, నిడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా. (4) సీవ ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్, గుంటూరు. (5) రెడి అండ్ కం., కాడపత్రి జిల్లా, అనంతపురం—సుభాస్ రోడ్, అనంతపురం.

అమోదిత డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ వాడి, జిల్లా సాంగ్లి.

అమోదిత వ్యాపారులు; అర్వీ అండ్ కం., కస్తూరి రంగ అయ్యంగార్ రోడ్, మద్రాసు-18, భానప్పచెట్టి స్ట్రీట్, ముత్తర్, చిత్తూర్.

(ANDHRA PRADESH)

నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ వోటరు మహాశయులకు విజ్ఞప్తి

పోలింగు తేదీ :
21-2-67.

నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, గిద్దలూరు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గములనుంచి నంద్యాల పార్లమెంటు నియోజకవర్గమునకు కాంగ్రెసు అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నట్టు తమ అందరికి తెలిసినదే నా నియోజకవర్గములోని మూడు వెయ్యిగ్రామములు ఆరు లక్షలమంది వోటర్లు కాంగ్రెసుకు విజయమును చేకూర్చవలసినదిగా అభ్యర్థిస్తున్నాను. వోటరు మహాశయులందరు నేనుస్వయముగ మిమ్ములను కలసినట్లుగా భావించి తమ పూర్తి సహకారమును అందించి కాడి, జోడెద్దులగుర్తుగల చోట ముద్రవేసి కాంగ్రెసు అభ్యర్థులందరికి ఘనవిజయము చేకూర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

పెండెకంటి వెంకటసుబ్బయ్య
నంద్యాల

కాలమే ధనము కాని పంటలు నిజమైన ధనము

తెగుళ్ళను దూరంగా ఉంచుటకు సులభమార్గము
మీ సస్య సంరక్షణకు ఎఐయమ్‌కో
ఎండ్రిన్, డిడిటి మరియు
డిగ్‌మార్ ఉపయోగించండి

AIMCO

భారతదేశంలో తయారుచేయబడినది...

ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్

ఆఫీసు: మూర్తీ జేతా బిల్డింగ్,
185, ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి-2. ఫోన్ 34290

Printed and published by K. L N Prasad at Andhra Printers Ltd. Vijayawada • 2 Editor: NarlaVenkateswaraRao